ఓటు..నోటు
ఓటర్లను కొనేస్తున్న అభ్యర్థులు

చీరలు మాకొద్దంటూ
తిరగబడిన మహిళలు
7

బాబోయ్..జగన్

జగన్ వచ్చారంటే జనం పరుగులు తీయాల్సిందే.. ఎందుకంటే ఆయన సభ అంటే జనానికి అష్టకష్టాలే.. పిఠాపురంలో జగన్ శనివారం తన చివరి ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు.. ఆ సభలోనూ అదే తీరు.. నాయకులు తీసుకొచ్చిన జనం.. జగన్ వచ్చే వరకూ ఉన్నారు.. ఆయన ప్రసంగం ఆరంభించారో లేదో బాబోయ్ జగన్ అంటూ ఇలా పరుగులు తీశారు.. సభ ముగియకుండానే సభా ప్రాంగణం జనం లేక వెలవెలబోయింది.. - వివరాలు 6లో


ఇక చాలయ్యా : పిఠాపురంలో జగన్ చివరి ఎన్నికల సభ ముగియకుండానే ఇంటిబాట పట్టిన జనం

జై..జై..పవన్

పవన్‌కు జనం జైకొట్టారు.. ఎదురేగి స్వాగతం పలికారు.. తమ అభిమాన నాయకుడిని చూసేందుకు మహిళలు క్యూకట్టారు. శనివారం పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గం దుర్గాడలో తన చివరి ఎన్నికల రోడ్‌షో చేశారు.. ఆశీర్వదించి ఓటేయాలని అభ్యర్థించారు.. చేబ్రోలు బైపాస్ రోడ్డు నుంచి నివాసం వరకూ పాదయాత్ర చేశారు. కాకినాడలో బహిరంగ సభ నిర్వహించారు. రెండు చోట్లా జనం పవన్‌కు జై కొట్టారు.. నీకే మా ఓటంటూ నినదించారు. - వివరాలు 6లో


భీమ్లా..నాయక్ : పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడలో పవన్‌కు జైకొడుతున్న జనం

ప్రచారం సమాప్తం

రేపే పోలింగ్.. ఏర్పాట్లు పూర్తి.. జిల్లాలో 144 సెక్షన్

ఓటర్లకు భంగం కలిగిస్తే చర్యలు.. బైండోవర్ కేసులు

అందరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత

రాజమహేంద్రవరం, మే11(ఆంధ్రజ్యోతి): సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల ప్రచార ఘట్టం సమాప్తమయింది. ఎండలో తిరిగి తిరిగి అలసిసొలసిన నేతలు, పార్టీల కేడర్ కాస్త నీడకు చేరారు. మార్చి 16న ఎన్నికల షెడ్యూల్ మొదలైనప్పటి నుంచి అభ్యర్థులు, కేడర్ జనంలోనే ఉన్నారు. శనివారం సాయంకాలం ఆరు గంటలతో ప్రచారం ముగిసింది. కాగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత శనివారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి. సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లుచేశాం. స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు చేయాలని ఆమె పేర్కొన్నారు. ఓటర్లకు భంగం కలిగించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. బైండోవర్ కేసులు నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోపల, బయట కూడా సీసీ కెమేరాలు ఏర్పాటుచేశామని, నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉందని, ప్రచారం ముగిసిన నేపథ్యంలో ఎవరూ ఏవిధమైన ప్రచారం చేయకూడదన్నారు. పోలింగ్‌రోజున ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలన్నింటికీ సెలవు ప్రకటించినట్టు చెప్పారు. రానున్న 48 గంటలు డ్రైడేగా పాటించాలని, ఎక్కడ మద్యం అమ్మకాలు లేకుండా నిషేధించినట్టు తెలిపారు. జిల్లాలో 164 ప్రాంతాల్లో 375 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. అక్కడ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటుచేశామన్నారు. దివ్యాంగులు, వృద్ధులు సులువుగా పోలింగ్ కేంద్రానికి రావడానికి వీలుగా 1577 వీల్‌ఛైర్లు అందుబాటులో ఉంచినట్టు చెప్పారు. ఆదివారం, సోమవారం జిల్లా ప్రధాన కేంద్రంలో కంట్రోలురూమ్ ఏర్పాటుచేశామని, ఏ సమస్య తలెత్తినా 18904252540 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్‌చేసి తెలియజేయాలని, ఓటర్ల సమాచారంకోసం 1950 నంబరు సంప్రదించవచ్చున్నారు. మద్యం, నగదు, ఇతర బహుమతులతో ప్రలోభాలకు గురిచేస్తే సీవిజిల్ యాప్‌కు నేరుగా వీడియోలు, ఫోటోలు పంపవచ్చని చెప్పారు. మీ ఫిర్యాదు అందిన 10 నిమిషాల్లో అధికారులు అక్కడకు చేరుకుని నియంత్రిస్తారని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.




సభలో మాట్లాడుతున్న జగన్



ఈ జెండా ఎగరనివ్వొద్దు : వైసీపీ జెండాలు మడతపెట్టి ఇంటిబాటపట్టిన మహిళలు

బాబోయ్.. జగన్!

- జగన్ సభ నుంచి జనం పరుగో పరుగు
- ప్రజలకు ప్రత్యక్ష నరకం చూపించిన సీఎం
- నన్ను గెలిపించకపోతే డబ్బులు రావని బెదిరింపు
- కన్నీళ్లు పెట్టుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత

పిఠాపురం, మే 11 : జగన్ ఇలా ఇలా అనాలని చెబుతుంటే..జనం మాత్రం అలా అలా అంటూ పరుగులు తీశారు. ప్రసంగం ప్రారంభించగానే సభ నుంచి పెద్ద ఎత్తున మహిళలు తిరుగుముఖం పట్టారు. వారిని ఆపేందుకు నేతలు ప్రయత్నించి విఫలమయ్యారు.మరోవైపు సీఎం సభ పిఠాపురం ప్రజలకు ప్రత్యక్ష నరకాన్ని చూపించింది. నడిచి వెళ్లేవారిని సైతం పోలీసులు అడ్డుకున్నారు. దుకాణాలను సైతం మూయించివేశారు.సభకు రెండు కిలోమీటర్ల దూరంలోనూ బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను ముప్పుతిప్పలు పెట్టారు. యథావిధిగా సీఎం జగన్ అబద్ధాలు వల్లెవేశారు. వంగా గీతను గెలిపిస్తే డిప్యూటీ సీఎంను చేస్తానని ప్రకటించారు. అది కూడా డిప్యూటీ సీఐ అంటూ ఉదహరించడం ఆశ్చర్యపరిచింది.తనను గెలిపించకపోతే బటన్ నొక్కిన పథకాల నిధులు రావంటూ ప్రజలను బెదిరించే ప్రయత్నం చేశారు. పవన్‌కల్యాణ్‌పై వ్యక్తిగతంగా విమర్శలు చేశారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గాన్ని తన ఎన్నికల ఆఖరి ప్రచార సభ కోసం సీఎం జగన్ ఎంచుకున్నారు.శనివారం మధ్యాహ్నం 2.55 గంటలకు పిఠాపురం రావాల్సిన జగన్ గంటకు పైగా ఆలస్యంగా ఇక్కడకు చేరుకున్నారు. నేరుగా బస్సులో ఉప్పాడ సెంటర్‌కు చేరుకుని అక్కడ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అన్ని సభల్లో మాదిరిగా గత మేనిఫెస్టో 99 శాతం అమలుచేశానంటూ గొప్పలు చెప్పుకున్నారు. చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా ప్రజలకు మంచి చేసే ఒక్క పనిచేయలేదంటూ వారిని నమ్మించే ప్రయత్నంచేశారు. 60 నెలలు సీఎంగా మీరు అవకాశం ఇచ్చారు, కానీ 57 నెలలకే నా గొంతు నొక్కేశారంటూ వాపోయారు. పవన్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడంతో జనం అసహనం వ్యక్తం చేశారు. సీఎం ప్రసంగం పూర్తయ్యేసరికి సభాప్రాంగణం సగానికి పైగా ఖాళీ అయింది. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతావిశ్వనాథ్ నా పుట్టుక పిఠాపురం కాదంటూ అవమానకరంగా మాట్లాడుతున్నారని, నన్ను పిఠాపురం ప్రజలు నుంచి దూరం చేయాలని చూస్తున్నారు. నా బిడ్డ సాక్షిగా చెబుతున్నా ఇక పిఠాపురం వదిలివెళ్లనన్నారు.నా అంతిమ సంస్కారాలు పిఠాపురం పాదగయ క్షేత్రం చెంతనే చేయాలని కోరుకుంటున్నా అని కన్నీరు పెట్టుకున్నారు. సీఎం జగన్ సభకు జనసమీకరణకు వైసీపీ నేతలు అష్టకష్టాలు పడ్డారు. వచ్చినవారికి రూ.300, బిరియాని ప్యాకెట్లు ఇచ్చినట్టు చెబుతున్నారు. మద్యాన్ని కూడా పంపిణీ చేశారు. సీఎం సభ జరిగే ప్రాంతంలోనే కాకుండా ఇటు కోటగుమ్మం సెంటర్ వరకూ, ఉప్పాడ రైల్వేగేటు వరకూ షాపులు మూసివేయించారు.తినేందుకు, తాగేందుకు ఏమి దొరకక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సీఎం సభతో ప్రజలు నరకయాతన అనుభవించారు. పిఠాపురం పట్టణంలోకి ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలను అనుమతించలేదు. అన్ని వాహనాలను బైపాస్‌రోడ్డు మీదుగా మళ్లించారు. దీంతో పిఠాపురం పట్టణంలోకి వచ్చేవారు, కొత్తపల్లి మండలానికి వెళ్లవలసిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బైపాస్ రోడ్డు నుంచి రెండు,మూడు కిలోమీటర్లు నడవాల్సి వచ్చింది. సభ వద్ద ప్రజల కంటే పోలీసులు సంఖ్య అధికంగా కనిపించింది. ఏకంగా 1300 మంది పోలీసులను బందోబస్తు నిమిత్తం వినియోగించారు. సభలో కాకినాడ వైసీపీ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు,మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.


జనాలను తెచ్చి.. ఎండలో వదిలేసి : మూసివేయించిన షాపుల వద్ద వేచి ఉన్న మహిళలు


అభిమానంతో ఆశీర్వదించండి : కాకినాడలో ఎన్నికల చివరి బహిరంగ సభలో పవన్


గెలుస్తాం : కాకినాడలో పవన్‌తో అభ్యర్థుల సమైక్య నినాదం
నీ కష్టం తీరుస్తా : రైతుతో పవన్
జనం కోసం ఎంతకైనా దిగొస్తా : చేబ్రోలులో పాదయాత్రగా వస్తున్న పవన్‌కల్యాణ్, వర్మ

గెలుపు మనదే

వైసీపీ అభ్యర్థులను ఓడించండి..

- పేట్రేగిన ద్వారంపూడి అక్రమాలు
- అధికారమిస్తే.. అంతు చూస్తా
- జనసేన అధినేత పవన్‌కల్యాణ్

కలెక్టరేట్(కాకినాడ),మే 11 : కాకినాడ నగరాన్ని రౌడీల రాజ్యంగా తయారు చేసి ప్రజలకు భద్రత లేకుండా చేసిన ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖ రరెడ్డిని ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు. కాకినాడ బాలాజీ చెరువు సెంటర్‌లో శనివారం జనసేన,టీడీపీ, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల చివరి బహిరంగ సభలో పవన్ మాట్లాడారు. ద్వారంపూడి కాకినాడను గంజాయికి కేపిటల్‌గా మార్చేసి యువత జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు.వచ్చుటి మడ అడవు లను ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. అక్రమంగా బియ్యం రవాణా.. ఆయిల్ మాఫియా ద్వారా కోట్లు ఆర్జిస్తున్నారని విమర్శించారు. కాకినాడలో పేకాట క్లబ్‌లను నడుపుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని విమర్శించారు.ద్వారంపూడి అనుచరులు భూకబ్జాలకు పాల్పడుతూ ప్రజల ను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనీ..ఇలాంటి తరుణంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో మరిన్ని అక్రమాలు చేస్తారని హెచ్చరించారు.ద్వారంపూడి తండ్రి సివిల్ సప్లయిస్ చైర్మన్‌గా,తమ్ముడు రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉండి అనేక విధాలుగా ఈ కుటుంబం దోచుకుందని ఆరోపించారు. ఇలాంటి ద్వారంపూడిని ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించకపోతే కాకినాడ నగరానికి భవిష్యత్తు ఉండదన్నారు. కూటమి అధికా రంలోకి వచ్చిన తర్వాత ద్వారంపూడిని నడిరోడ్డుపై మోకాళ్లపై కూర్చోబెట్టి నడిపిస్తానని హెచ్చరించారు.కాకినాడలో ఆడబిడ్డలు రోడ్డుపై తిరగాలంటే భయపడుతు న్నారని..దీనికి కాకినాడలో ద్వారంపూడికి చెందిన బ్లేడు బ్యాచే కారణమని ఆరోపించా రు.యువత ధైర్యంగా ఓటేసి ద్వారంపూడి వంటి రౌడీలను ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.రోజుకోపార్టీ మారుతున్న వైసీపీ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌ను ఓడించాలన్నారు. కాకినాడ పార్లమెంట్ జనసేన కూటమి అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్,సిటీ అసెంబ్లీ కూటమి అభ్యర్థులు పంతం నానా జీ,వనమాడి కొండ బాబులను గెలిపించాలని అభ్యర్థించారు.



దుర్గాడలో పవన్ రోడ్ షో

పిఠాపురం/గొల్లప్రోలు రూరల్, మే 11 : ప్రజలతో కలిసి నడుస్తూ.. సమస్యలు అడిగి తెలుసుకుంటూ..యువతను అక్కున చేర్చుకుంటూ పిఠాపురంలో జనసేన అధినేత పవన్ చివరి ఎన్నికల ప్రచారం చేశారు.గొల్లప్రోలు మండలం దుర్గాడలో శనివారం మాజీ ఎమ్మెల్యే వర్మతో కలిసి రోడ్‌షో నిర్వహించారు. అడుగడుగునా జననీరాజనం పలికారు.చేబ్రోలు వై.జంక్షన్ నుంచి బైపాస్‌రోడ్డులోని తన నివాసం వరకూ పాదయాత్రగా నడిచారు.గాజుగ్లాసు గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు బాధితుడనంటూ ప్లకార్డు ప్రదర్శించిన దుర్గాడకు చెందిన గంగాధర్‌తో కలిసి నడిచారు. మెగా పవర్‌స్టార్ రామచరణ్, తన తల్లి సురేఖ, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌లతో కలిసి పిఠాపురం పాదగయక్షేత్రంలోని విఘ్నేశ్వరస్వామి,దత్తాత్రేయస్వామి, పురుహుతికాఅమ్మవారు, కుక్కుటేశ్వరస్వామి,రాజరాజేశ్వరీదేవిలను దర్శించుకున్నారు.


బాబాయ్‌ని గెలిపించండి
పిఠాపురంలో అభిమానులకు రామ్‌చరణ్ అభివాదం


తమ అభిమాన నాయకుడిని చూడాలని : పవన్ కోసం వేచిఉన్న దుర్గాడ ప్రజలు

పోలింగ్ డే పర్యవేక్షణ బాధ్యతలు నిబద్ధతతో నిర్వహించాలి

జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత స్పష్టీకరణ

రాజమహేంద్రవరం కల్చరల్ మే11: పోలింగ్ డే పర్యవేక్షణా విధానం(పీడీఎంఎస్),వెబ్ కాస్టింగ్ బాధ్యతలను ఆయా బృందాలు నిబద్ధతతో నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి కె.మాధవీలత అన్నారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం పీడీఎంఎస్, వెబ్ కాస్టింగ్ బృందాలతో జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులులతో కలసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గత ఆరు నెలలుగా ఎన్నికల ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.నేడు అత్యంత కీలకమైన దశకు చేరుకున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ సరళి, వెబ్‌కాస్టింగ్ వివరాలు పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. కార్యకలాపాల పురోగతి ,వాటి వివరాలు, పోలైన ఓట్ల ప్రగతి,సెక్టార్ వారీగా పోలింగ్ పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్, పోలింగ్ అధికారుల లాగిన్, డ్యాష్ బోర్డు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.కె.మాధవీలత తెలియజేశారు. వీటిపై ఎటువంటి సందేహాలున్నా, నివృత్తి చేస్తామన్నారు. ఇక్కడి నుంచి చేపట్టే పర్యవేక్షణ,రిపోర్టింగ్ తీరు కీలకం అన్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు హాజరవ్వాలని, సోమవారం ఉదయం పోలింగ్ రోజున ఉదయం 5 గంటలకు రిపోర్ట్ చేసి, మంగళవారం అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి మెటీరియల్ తరలింపు పూర్తి అయ్యే వరకు బాధ్యత వహించాలన్నారు. సమయపాలన విషయంలో ఖచ్చితత్వం పాటించాలని, ఆదేశాలు పాటించని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏడు నియోజకవర్గాలకు ఏడు బృందాలను నియమించామని పేర్కొన్నారు. ఆయా బృందాలు నియోజకవర్గాల వారీగా సమన్వయం చేసుకోవడం,సెక్టార్ అధికారులతో సంప్రదించి డేటా ఎంట్రీ వివరాలు పరిశీలన చేయడం కీలకం అన్నారు. పోలింగ్ పూర్తయిన తరువాత నన్నయ్య యూనివర్సిటీలో రిసెప్షన్ కేంద్రంకు పోలింగ్ మెటీరియల్ నిర్దిష్ట ఫారంలు ప్రకారం సరి చూసుకోవడం, వెబ్ కాస్టింగ్‌కు సబంధించిన వెబ్‌కాం, హార్డ్ డిస్క్ వంటివాటిని సెక్టార్ వారీగా తీసుకొని జాగ్రత్త వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం పిపిటి ద్వారా పీవో, ఏపీవోలు, సెక్టార్ అధికారులు, మాక్ పోల్, వాస్తవపోల్ వివరాలు నమోదు చేయడంపై పీడీఎంఎస్ యాప్‌లను లాగిన్ అవ్వడం, ఎవరైతే లాగిన్ అవ్వలేదో వారిని మే 12వ తేదీన లాగిన్ అయ్యేందుకు సంప్రదించాలని సూచించారు. ఆ మేరకు సంబంధిత అధికారికి ఫోన్‌చేసి లాగిన్ అవ్వడంపై సూచనల చేయాలన్నారు. ప్రీ పోల్,మాక్ పోల్,వాస్తవ పోలింగ్ వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయా బృందాల సిబ్బంది హాజరయ్యారు.


సమావేశంలో సమీక్షిస్తున్న ఎన్నికల అధికారి మాధవీలత

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గిడుగును గెలిపించండి

మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు

రాజమహేంద్రవరం సిటీ, మే 11: రాజమహేంద్రవరం కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేస్తున్న గిడుగు రుద్రరాజును గెలిపించాలని పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు కోరారు. రాజమహేంద్రవరంలోని పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడారు. మాజీ ఎమ్మెల్సీగా గిడుగు రుద్ర రాజు సేవలు అందించారని గుర్తుచేశారు. తమ నేత రాహుల్‌గాంధీ జోడీయాత్రతో దేశంలో పరిస్థితులను అధ్యాయనం చేశారన్నారు. రైతులు ఉద్యమాలు చేస్తే ప్రధాని మోదీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రాహుల్‌గాంధీ.. మోదీ ప్రభుతానికి వ్యతిరేకంగాను, ప్రమాదంలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం రాహుల్‌గాంధీ ఉద్యమిస్తున్నారన్నారు. రుద్రరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదల జీవితాల్లో వెలుగులు నింపుతామని, పార్లమెంట్‌ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఇదిలా ఉండగా రాజమహేంద్రవరంలో రుద్రరాజు, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి బోడా వెంకట్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి టి.మధు, కొండలరావు, కాంగ్రెస్ నాయకులు బెజవాడ రంగా, కె.శ్రీనివాస్, బర్రె సుబ్రహ్మణ్యం, యిజ్జరౌతు విజయలక్ష్మి, చింతాడ వెంకటేశ్వరరావు, బత్తిన సుబ్బారావు పాల్గొన్నారు.


రాజమహేంద్రవరంలో ప్రచారం నిర్వహిస్తున్న గిడుగు

మేమున్నాం.. నిర్భయంగా ఓటు వేయండి: ఎస్పీ జగదీశ్

రాజమహేంద్రవరం, మే 11(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహించడానికి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని ఎస్పీ జగదీశ్ పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టిసారించి అదనపు బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ రోజున(సోమవారం) సెక్షన్ 144 అమలులో ఉంటుందన్నారు. తూర్పుగోదావరితోపాటు ఇతర జిల్లాల నుంచి వచ్చిన 1700 మంది పోలీసు సిబ్బంది, 10 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలు విధుల్లో ఉన్నాయని ఆయన వెల్లడించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరగడానికి ప్రజలు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తారనే అనుమానం ఉన్నవారు, రౌడీషీటర్లపై నిరంతర నిఘా ఉంచామన్నారు. వారి కదలికలను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకూ 1098 మంది రౌడీ షీటర్లను, 173 మంది గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడిన వారిని బైండోవర్ చేశామన్నారు. 178 లైసెన్స్‌డ్ వెపన్స్ స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ వివరించారు. ఏదైనా సమస్య ఉత్పన్నమైనా సంయమనం పాటించాలన్నారు. నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రెండు మోడల్ పోలింగ్ కేంద్రాలు ప్రారంభం

దివాన్‌చెరువు, మే 11: లాలాచెరువు, హౌసింగ్‌బోర్డు కాలనీలోని జడ్పీ ఉన్నత పాఠశాలలోని 145 పోలింగ్ కేంద్రాన్ని మహిళా మోడల్ పోలింగ్ కేంద్రంగా తీర్చిదిద్దినట్లు జిల్లాకలెక్టర్ కె.మాధవీలత తెలిపారు. హౌసింగ్‌బోర్డు కాలనీలోని ఉన్నత పాఠశాలలోని 145 మహిళా మోడల్ పోలింగ్ కేంద్రాన్ని, 147 మోడల్ పోలింగ్ కేంద్రాన్ని శనివారం కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా ఓటర్లు అధికంగా ఉన్న 145 పోలింగ్ కేంద్రాన్ని మహిళా పోలింగ్ కేంద్రంగా గుర్తించి అందుకు అనుగుణంగా తీర్చిదిద్దామన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలలోనూ ఒక్కొక్క పోలింగ్ కేంద్రాన్ని మహిళా మోడల్ పో లింగ్ కేంద్రంగా ఎంపిక చేశామన్నారు. మోడల్ పోలింగ్ కేంద్రాలు నేపథ్యంలో లాలాచెరువు హౌసింగ్‌బోర్డులోని పాఠశాల ప్రాంగణంలో రెండు పీఎస్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి తాగునీరు, వైద్యశిబిరం అందుబాటులో ఉంచడం ద్వారా ప్రత్యేక ఆకర్షణ కలిగించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. మోడల్ మహిళా పీఎస్ 145లో మహిళా సిబ్బందిని ప్రత్యేకంగా విధుల్లో నియమించామని తెలిపారు. 145 పోలింగ్ కేంద్రంలో మహిళా ఓటర్లు 739 మంది, పురుషులు 683 మంది ఉన్నారన్నారు. 147 మోడల్ పోలింగ్ కేంద్రంలో పురుషులు 698 మంది, మహిళలు 723 మంది ఓటర్లు ఉన్నారన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్డీవో, రాజానగరం రిటర్నింగ్ అధికారి ఎ.చైత్రవర్షిణి తదితరులు పాల్గొన్నారు.


ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన మోడల్ పోలింగ్ కేంద్రం

నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- రెండు మండలాలు పన్నెండు గ్రామాల్లో నల్లమిల్లి, పురందేశ్వరిల రోడ్‌షో
- అడుగడుగునా సత్కారాలు, హారతులతో స్వాగతం పలికిన ప్రజలు


బలభద్రపురం రోడ్‌షోలో ప్రసంగిస్తున్న ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి


రోడ్‌షోలో నల్లమిల్లికి, పురందేశ్వరికి షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు ఉత్సాహం పడుతున్న మహిళలు


కొమరిపాలెంలో పురందేశ్వరి, నల్లమిల్లిలను సత్కరించి హారతి పడుతున్న మహిళ


రోడ్‌షో మధ్యలో ప్రచారం రథం దిగి మహిళలతో మాట్లాడుతున్న పురందేశ్వరి


పురందేశ్వరికి చీర పసుపు కుంకుమలు అందిస్తున్న పడాల రాము సతీమణి సునీత

అనపర్తి, మే 11: ఎన్నికల ప్రచారం ఆఖరి రోజు కావడం తో రాజమహేంద్రవరం ఎంపీ ఎన్డీయే కూటమి బీజేపీ అభ్య ర్థి దగ్గుబాటి పురందేశ్వరితో కలిసి అనపర్తి ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలు నియో జకవర్గంలోని బిక్కవోలు, పెదపూడి మండలాలలో సుడిగాలి పర్యటన చేశారు. బిక్కవోలు మండలం బలభద్రపురంలో ప్రారంభించిన రోడ్‌షో రెండు మండలా లను కలుపుతూ తొస్సిపూడి, కొమరిపాలెం, పైన, రాజుపాలెం, గంగ్రేడు, పుట్టకొండ, సంపర, కాంద్రేగుల, శహపురం, అచ్చుతాపురం, రామేశ్వరం గ్రామాల్లో సాగింది. బలభద్రపురంలో మొదలైన రోడ్‌షోకు దారి పొడ వునా ప్రజలు నీరాజనాలు పలికారు. విజయోత్సవాన్ని తలపిస్తూ రోడ్‌షో సాగింది. ఈ సందర్భంగా బిక్కవో లు మండలం కొమరిపాలెం గ్రామంలో పడాల రాము నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశం లో నల్లమిల్లి, పురందేశ్వరిలు మాట్లాడారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ నియోజక వర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యంగా కెనాల్ రోడ్డు నిర్మాణానికి, అనపర్తిలో ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టులు సాధిస్తామన్నారు. పామాయిల్ రైతుల సమస్యల పరిష్కారంతో బాటు పొగాకు రైతుల ఇబ్బందులు కూడా పరిష్కరిస్తామని అన్నారు. నల్లమిల్లి మాట్లాడుతూ ప్రజల ఆదరణ చూ స్తుంటే చాలా సంతోషంగా ఉందని రాష్ట్రంలోను, కేంద్రంలోను కూటమి విజయం సాధించడం ఖాయమని అనపర్తి లో తాను 20వేల మెజారిటీతోను, ఎంపీగా పురందేశ్వరి 1.50లక్షల మెజారిటీతో విజయం సాధించడం ఖాయ మని అన్నారు. పడాల రాము సతీమణి సునీత పురందేశ్వరికి ఆడపడుచు లాంఛ నంగా చీర పసుపు కుంకుమలు పెట్టారు. ఈ రోడ్‌షోలో రాజానగరం టీడీపీ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి, పడాల వెంకటరామారెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డి, జనసేన నాయకుడు రావాడ నాగు స్థానిక నేతలు పాల్గొన్నారు.



ఓటు నోటు



అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు ఇంకా ఒకరోజే ఉండడంతో వైసీపీ పూర్తిగా బరితెగించేసింది. ఓడిపోతున్నామన్న భయంతో అడ్డగోలుగా వ్యవహరిస్తోంది. జనం ఎలాగూ తమకు ఓట్లు వేయరన్న భయంతో నేరుగా కోట్ల కట్టలతో పంపకాలు చేస్తోంది. గ్రామాల్లో రాజీనామా చేసిన వలంటీర్లను వెంటబెట్టుకుని ఓట్లను కొనుగోలు చేస్తోంది. ఓటుకు నియోజకవర్గం బట్టి రూ.3వేల నుంచి రూ.2వేల వరకు పంచుతోంది. ఇంట్లో ఎంతమంది ఓటర్లు ఉంటే అంతమందికి డబ్బులు చదివిస్తోంది. అటు వెండి గిన్నెలు,కుంకుమ భరిణెలు ఇచ్చి ఓట్లు కొనుగోలుకు బరితెగిస్తోంది.

కోనసీమలో ప్రలోభాలు



అమలాపురం టౌన్, మే 11: సార్వత్రిక ఎన్నికల్లో అక్రమాలు జరగకుండా వేయికళ్లతో చూడాల్సిన 'నిఘా' వ్యవస్థ నిద్రపోయింది. ఫలితంగా ఓటర్ల ప్రలోభ చర్యలు పబ్లిక్‌గా సాగిపోతున్నాయి. ఎన్నికల విధుల పేరుతో బిజీగా ఉన్న అధికార యంత్రాంగం ప్రలోభ చర్యలను పట్టించుకోకపోవడంతో రాజకీయ పార్టీలు పేట్రేగిపోతున్నాయి. రెండు రోజులుగా కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి నగదును రహస్యంగా తరలించి ఓటర్ల ప్రలోభానికి వినియోగిస్తున్నారు. కాగా పబ్లిక్‌గా ఓటర్లకు నగదు, కానుకలతో పాటు పురుషులకు తాగినంత మద్యాన్ని పంపిణీ చేస్తూ తమ భవితవ్యానికి బంగారు బాట వేయాల్సిందిగా ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్న టీడీపీ, వైసీపీ అభ్యర్థులు ఓటర్లను ప్రలోభపెట్టే పర్వానికి తెరలేపారు. కోనసీమలోని అన్ని ప్రాంతాల్లో మద్యం ఓటర్లకు సరఫరా అవుతూనే ఉంది. ఇంటింటికీ తిరిగి బహిరంగంగా ఓటరు స్లిప్పులతో పాటు రూ.1,500 నుంచి రూ.2వేలు వంతున నగదు పంపిణీని వైసీపీ నాయకులు అప్పుడే రహస్యంగా పూర్తి చేసినట్టు తెలిసింది. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో వైసీపీ తరఫున రూ.1,500 నుంచి రూ.2వేల వరకు నగదు పంపిణీ చేశారు. గత ఎన్నికల కంటే ఈ సారి ఖర్చు పెరిగిందని ఆ పార్టీల నేతలే వాపోతున్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో త్రిముఖపోటీ జరగ్గా ఒక సామాజికవర్గానికి పూర్తిగా రెండు ప్రధాన పార్టీలు నగదు చెల్లించలేదు. ఈసారి ఎన్నికల్లో ఆ సామాజికవర్గానికి రెండు పార్టీల వారు అదనంగా నగదు పంపిణీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజకీయ పార్టీల శిబిరాల నుంచి లక్షలాది రూపాయల నగదు చేతులు మారుతుండడంతో పాటు రవాణా అవుతున్న ఈసారి నిఘా బృందాలు పెద్దగా దృష్టి సారించలేదు. అమలాపురం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని అమలాపురం, గన్నవరం, రాజోలు, కొత్తపేట, ముమ్మిడివరం, రామచంద్రపురం, మండపేట అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఆయా పార్టీల అభ్యర్థుల తరఫున రూ.వెయ్యి నుంచి రూ.2వేలు వంతున ఓటర్లకు పంపిణీ చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో మహిళలకు అదనంగా చీరలు కూడా పంపిణీ చేశారు. విజయంపై ధీమాతో ఓటర్లకు నేరుగా పంపిణీ చేయకుండా కొందరు నాయకులు సొమ్ముల స్వాహా పనిలో రంగంలోకి దిగారు.ఈ తరహా పరిస్థితి అన్ని నియోజకవర్గాల్లోనూ అన్ని పార్టీల్లోనూ ఉంది. ద్వితీయ శ్రేణి నాయకులు భారీగా సొమ్ములు స్వాహా చేస్తున్న తీరు పోటీలో ఉన్న అభ్యర్థులకు తీవ్ర ఆగ్రహానికి గురి చేస్తోంది. ముమ్మిడివరం నియోజకవర్గంలో అభ్యర్థులు భారీగా మద్యం, నగదు పంపిణీ చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొన్ని చోట్ల దళారులు ఈ పరిస్థితిని బాగా సొమ్ము చేసుకుంటున్నారు. తాము చెప్పినట్టు వినకపోతే ప్రత్యర్థి వర్గంతో చేతులు కలిపి నష్టం కలిగిస్తామంటూ హెచ్చరించి అభ్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ఎక్కడికక్కడే పంపకాలు జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం దాడులు చేయకపోవడంతో పట్టపగలే ఓటరు లిస్టులతో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి మరీ పంపకాలు చేస్తున్నారు. శనివారం సాయంత్రానికే పంపిణీ పర్వం పూర్తి చేయడం విశేషం.

ఓటర్లను కొనేస్తున్నారు!



- పోలింగ్‌కు ఒకరోజే ఉండడంతో జిల్లాలో అధికార వైసీపీకి ఓటమి జ్వరం
- ఎక్కడికక్కడ నియోజకవర్గాల్లో ఎదురీదుతోన్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు
- ఎలాగైనా ఓట్లు కోసం కోట్లకు కోట్లు నోట్లు వెదజల్లుతోన్న వైనం
- పిఠాపురంలో పవన్ ఓటమే లక్ష్యంగా ఓటుకు రూ.4వేలు ఇస్తున్న వైసీపీ
- పెద్దాపురం,తుని,కాకినాడరూరల్,కాకినాడ సిటీల్లో రూ.2వేల చొప్పున..



(కాకినాడ,ఆంధ్రజ్యోతి): డబ్బులు ఇస్తే తప్ప పార్టీకి ఓట్లు పడవనే నిర్ణయానికి వచ్చి డబ్బు పంపకాల జాతర చేస్తోంది వైసీపీ. పిఠాపురంలో పవన్‌పై ఓటమి ఖాయమని అర్థమైపోవడంతో వైసీపీ రాక్షస ప్రయత్నం కొనసాగిస్తోంది. అందుకోసం యు.కొతపల్లి,పిఠాపురం, గొల్లప్రోలు రూరల్ ప్రాంతాల్లో ఏకంగా ఓటుకు రూ. 3 వేలు నుంచి 4 వేలు చొప్పున పంపిణీ చేస్తోంది. మత్స్యకార, ఎస్సీ గ్రామాల్లో రూ.4 వేలు పంచింది. ఇతర సామాజిక వర్గాలున్న ప్రాంతాల్లో రూ.3 వేల చొప్పున పంపిణీ చేస్తోంది. ఒక్క పిఠాపురంలో రూ.45 కోట్ల వరకు డబ్బులు వెచ్చిస్తోంది. కాకినాడ సిటీలో ఎమ్మెల్యే ద్వారంపూడికి ఓటమి బెంగ పట్టుకుంది. దీంతో వార్డుల్లో రూ.2 వేల వరకు పంపిణీ ప్రారంభించారు. ఇంటింటికి తన మనుషుల ద్వారా డబ్బులు, చీరలు పంపిణీ చేయిస్తున్నారు. కులసంఘాలు, ఇతర కీలక నేతలకు రూ.లక్ష చొప్పున ఇచ్చారు. కాకినాడ రూరల్‌లో ఎమ్మెల్యే కన్నబాబు అనుచరులు చీరతో పాటు ఓటుకు రూ.2వేలు వరకు వెదజల్లుతున్నారు. కుల సంఘాలకు రూ.లక్ష నుంచి రెండు లక్షల వరకు పంచుతున్నారు. ప్రత్తిపాడులో అభ్యర్థి వరుపుల సుబ్బారావును ఎలాగైనా గట్టెక్కించడానికి ఎమ్మెల్సీ అనంతబాబు నోట్ల కట్టలనే నమ్ముకున్నారు. గ్రామాల్లో వెయ్యి, మండల కేంద్రాల్లో 2వేల చొప్పున అనుకున్నా వ్యతిరేకత తీవ్రంగా ఉండడంతో అందరికీ రూ.రెండు వేల వరకు పంపిణీ చేస్తున్నారు. తుని, జగ్గంపేటలో రూ.వెయ్యి. టీడీపీకి బాగా బలమున్న ప్రాంతాల్లో రూ.2వేల చొప్పున వెదజల్లుతున్నారు. పెద్దాపురంలో ఏమాత్రం సానుకూల ఫలితం కనిపించకపోవడంతో ఇక్కడ వైసీపీ ఓటుకు రూ.2 వేల వరకు గ్రామాల నుంచి పంచుకువస్తున్నారు. ప్రధానంగా నియోజకవర్గాల్లో కడప నుంచి వచ్చిన బృందాలు డబ్బులు,మద్యం పంపిణీ బాధ్యత తలకెత్తుకున్నాయి. వీరంతా స్థానికంగా రూ.20 వేలకు స్కూటీలు కొనుగోలు చేసి అందులోంచి డబ్బులు తరలిస్తున్నారు. అలాగే అనేక నియోజకవర్గాల్లో డబ్బును ఇప్పటికే సముద్రంలో బోట్ల ద్వారా కూడా పంపించారు.

నగదు..మందు..బిర్యానీ

పిఠాపురం, మే 11: ఎన్నికల ప్రచారం ముగియడంతో ప్రలోభాలకు తెరలేచింది. ఇప్పటికే పిఠాపురం నియోజకవర్గంలో ఓటుకు రూ.3 వేలు వంతున పంచుతున్న వైసీపీ నేతలు శనివారం రాత్రి నుంచి బిర్యానీ ప్యాకెట్లు, మద్యం పంపిణీ ప్రారంభించారు. కోరినంత మద్యాన్ని అందిస్తున్నారు. ఓటుకు డబ్బులు ఇవ్వడంతో పాటు వారి ఓటు వేస్తామని ప్రమాణం చేయించుకుంటున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాల్లోని వార్డుల్లో బహిరంగంగానే డబ్బుల పంపిణీ జరుగుతున్నది. పలుచోట్ల సొమ్ములు పంపిణీ వ్యవహారంలో వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. కొందరు చోటా మోటా నేతలతో పాటు కడప, చిత్తూరు జిల్లా నుంచి వచ్చిన నేతల వద్ద ఉంటున్న కొందరు నాయకులు భారీగా సొమ్ము నొక్కేసినట్లు ఆ పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో పలువురు వైసీపీ నేతలకు డబ్బులు ఇచ్చినట్లు నమోదు చేసి వాటిని తమ జేబుల్లో వేసినట్లు సమాచారం. ఓటర్లకు డబ్బులు పంపిణీ మాట ఎలా ఉన్నా ప్రస్తుతం వైసీపీ నేతల మధ్య ఈ సొమ్ముల వ్యవహారం చిచ్చుపెట్టింది.

రూ.500 నోటుదే హవా



పెద్దాపురం, మే 11 : ఎన్నికల ముందు రోజు అర్థరాత్రి వరకూ డబ్బుతోనే అసలైన పని. ఎక్కడ చూసినా డబ్బు పంపణీపైనే చర్చ. పోలింగ్‌కు గడువు సమీపిస్తున్న కొద్దీ రాజకీయ నేతలు కంటిపై కునుకు లేకుండా పోతోంది. గత ఎన్నికల్లో హంగామా చేసిన రూ. 2 వేల నోటు ప్రస్తుతం కనుమరుగయ్యింది. ఇప్పుడు రూ.500 పెద్ద దిక్కు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ఇప్పటికే గత కొన్నాళ్లుగా రూ.500 నోటు మార్కెట్లో కానరావడం లేదు. ప్రస్తుతం రూ.100, రూ.200 మాత్రమే కనిపిస్తున్నాయి. కరెన్సీలో రూ.500 నోటు పెద్దది కావడంతో లావాదేవీలకు సులభం. ఎన్నికల్లో రూ. 500 నోటు హవా నడుస్తోంది అంటున్నారు. డబ్బుతో పాటు మందుబాబుల కోసం మద్యం సీసాలను సమకూర్చుకుంటున్నారు. ఈనెల 11వ తేదీ రాత్రి 7 గంటల నుంచి 13 రాత్రి 7 గంటల వరకూ అధికారులు డ్రై డేగా ప్రకటించారు.

నాయకుల నొక్కుడు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి): ఎన్నికల వేళ ఓట్ల కొనుగోలు అనేది సాధారణ విషయంగా మారిపోయింది. యంత్రాంగం ఎంత హడావుడి చేసినా నోట్ల ప్రలోభం మాత్రం సాగుతూనే ఉంది. అయితే, ఈ నోట్ల పంపిణీ ఈసారి అభ్యర్థులకు సంకటంగా మారింది. ఓటరు లిస్టుల ప్రకారం బూత్‌ల వారీగా ఓటర్లకు డబ్బుల పంపిణీకి స్థానికంగా ఉండే నాయకులకు అభ్యర్థులు, పార్టీలు ఎన్నికల షెడ్యూల్‌కు ముందే డబ్బులు సర్దుబాటు చేశాయి. ఒక్కో ఓటుకు రూ.2500 నుంచి రూ.3వేల వరకూ పంచిపెడుతున్నారు. ఇదే ఇప్పుడు వ్యతిరేకతను కూడా తీసుకొస్తోంది. ఒక పోలింగ్ బూత్‌లో 100 మంది ఓటర్లు ఉన్నారంటే.. వారందరికీ ఇవ్వాలంటూ 'పైనుంచి' ఆయా అభ్యర్థులకు డబ్బులు పంపించారని తెలుస్తోంది. వైసీపీ ఒక్కో అభ్యర్థికి రూ.30 కోట్ల వరకూ పంపిందని చెబుతున్నారు. అయితే పోటీలో ఉన్న అభ్యర్థులు కొంత మందిని నియమించుకొని పంపిణీ అప్పగించారు. వీళ్ల వంద మందిలో పది మందికే ఇవ్వడం, అది కూడా వీధుల్లో ఇష్టానుసారం తిప్పడం వల్ల ఓటర్లు సహనం కోల్పోతున్నారు. డబ్బుల పంపిణీకి వచ్చిన ఆయా పార్టీల పంపిణీదారులు ఓటరు జాబితాలో పేర్లు సరిచూసుకుంటున్నారు. ఒక ఇంట్లో ఐదు ఓట్లు ఉంటే రెండింటికి డబ్బులు చేతిలో పెట్టి మిగతా వారికి డబ్బులు తీసుకొస్తామంటూ జారుకుంటున్నారు. కొన్ని వార్డులో ఓటర్లు డబ్బుల కోసం అమాయకంగా రేయింబవళ్లు ఎదురుచూస్తున్నారు. దీంతో ముఖ్యంగా మహిళల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది. వీధుల్లో ఎక్కడ చూసినా గుంపులుగా జనం కనిపిస్తున్నారు. ఈసారి ఓటుకు రేటు ఎక్కువగా ఉండడంతో ఓటర్లు తమ ఓటు స్లిప్పులు పట్టుకొని తిరుగుతున్నారు. ఓ మధ్యతరగతి కుటుంబంలో నాలుగు ఓట్లు ఉంటే ఎలాలేదన్నా రూ.10 వేలు అయినా వస్తాయని ఆశపడుతున్నారు. అయితే స్థానిక నాయకులు పెద్ద మొత్తంలో సొమ్ములు నొక్కేయడంతో సమస్య తలెత్తుతోంది. కొందరు మహిళలు ఏకంగా అభ్యర్థుల ఇళ్లకు వెళ్లి నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఓ పార్టీపై అభిమానం ఉన్నా నోట్లు చేతిలో పడకపోవడంతో అది వ్యతిరేక ఓటుగా మారే అవకాశం లేకపోలేదు. కాగా.. పక్కా నిఘా ఏర్పాట్లు చేశాం.. ప్రలోభాలను సహించేది లేదంటూ యంత్రాంగం ఎంత ఊదరగొట్టినా.. రూ.500 నోట్లు ఆ మాటలను వెక్కిరిస్తున్నాయి. ఓటర్లకు రూ.500 నోట్లనే చేతికి ఇస్తున్నారు. అంటే ఓట్లు కొనడానికి ఆయా అభ్యర్థులకు రూ.500 నోట్లు భారీ సంఖ్యలో ఎలా సమకూరాయో, యంత్రాంగం కళ్లుగప్పి ఎక్కడ నిల్వ చేశారో అనేది ఇప్పుడు ఓ పెద్ద ప్రశ్నగా మిగిలిపోయింది.

మద్యం పంపిణీ ప్రారంభం



మద్యం ఇప్పటికే పెద్ద మొత్తంలో సమకూర్చుకున్నారని తెలుస్తోంది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గత ఏడాది ఈ తేదీకి ఎంత మద్యం అమ్మకాలు జరిగాయో ఈ ఏడాది అదే తేదీకి అంతే అమ్మకాలు జరగాలి. డిస్టిలరీల్లో మద్యం తయారు చేసి బయటకు విక్రయించరు. అలా కొనుగోలు చేయాలంటే ఎక్సైజ్ కమిషనర్ అనుమతి తప్పనిసరి. డిస్టిలరీల నుంచి డిపోలకు అక్కడి నుంచి ప్రభుత్వ మద్యం దుకాణాలకు, బార్‌లకు మద్యం చేరుతుంది. అయితే మద్యం తయారీ డిస్టిలరీల్లో 90శాతం వైసీపీ నేత చేతుల్లో ఉన్నాయనే విషయం జగద్విదితం. లెక్కల్లో చూపించకుండా తయారు చేసిన మద్యాన్ని డిస్టిలరీల నుంచి నేరుగా నాయకుల ఇళ్లకు చేర్చారని చెబుతున్నారు. పోలింగ్ రోజు, అంతకు ముందు రోజు.. అంటే 11 సాయంత్రం 6 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 7 గంటల వరకూ మద్యం దుకాణాలు మూతపడడంతో.. నిల్వ చేసిన ఆయా అభ్యర్థులు నిల్వ చేసిన మద్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమం మొదలు పెడతారని తెలుస్తోంది. అలాగే.. నాటుసారాను కూడా గుట్టుగా పెద్ద ఎత్తున తయారు చేయించారని చర్చ నడుస్తోంది. సారాను అతి సులభంగా పంచే అవకాశం ఉండడంతో ఇప్పటికే తయారు చేసిన మద్యాన్ని ప్యాకెట్ల రూపంలో రహస్య ప్రదేశాల్లో ఉంచారని వినవస్తోంది.

స్థానిక నాయకులకు అవమానాలు

ఉప్పలగుప్తం, మే 11: ఐదేళ్ల ప్రస్థానంలో చివరి అంకంలోనూ తమకు కనీస గౌరవం దక్కలేదంటూ అధికార పార్టీ నాయకులు గుసగుసలాడుకుంటున్నారు. ఓటర్లకు కాసుల పంపిణీ సైతం పైవారు కానిస్తుంటే అవమాన భారంతో సతమతమవుతున్నారు. డబ్బుల పంపిణీని అధిష్ఠానం నియమించిన స్థానికేతరులు పర్యవేక్షిస్తుంటే తాము వారికి అంగరక్షకులుగా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందని కొందరు నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఆది నుంచి అంతం వరకు తమ పాత్రకు కదలికలు, డైలాగులు లేక మూగచిత్రాలుగానే మిగిలామని మరికొందరు వాపోతున్నారు. గతంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంక్షేమ లబ్ధి పంపిణీ, పింఛన్ల సమస్యలను అధికారులకు చేర్చి పరిష్కరించడం వంటి కార్యక్రమాలు గ్రామ స్థాయి నాయకుల చేతులమీదుగా జరిగేవి. తద్వారా జనంలో వారికి గుర్తింపు, గౌరవం ఏర్పడి ఎన్నికల వేళ వారి మాటకు జనం విలువ ఇచ్చేవారు. గతానికి భిన్నంగా బటన్ నొక్కుడుతో ఐదేళ్ల పాలన తమను కేవలం జెండాల మోతకు పరిమితం చేసిందంటూ గ్రామస్థాయి నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు మనస్తాపం చెందుతున్నారు. చివరి దశలో తమ చేతుల మీదుగా ఓటర్లకు డబ్బు పంపిణీ అదృష్టానికి కూడా నోచుకోలేకపోయామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏం చేస్తాం!! చేసుకున్న వారికి చేసుకున్నంత..అని నిట్టూర్చుతున్నారు.

తమవారికే కాసులు

ఉప్పలగుప్తం, మే 11: అవతలి పార్టీ ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు కాసుల పంపిణీ పథకం ప్రవేశపెట్టారన్న సంగతి విదితమే. ప్రతి పార్టీకీ ఓటు బ్యాంకు ఉంటుంది. విజయానికి అవసరమైన ఓట్ల కోసం ఇతర పార్టీల అభిమానులకు కాసుల ఎర వేయడం పంపిణీ పథకం లక్ష్యం. గత ఎన్నికల్లో ఒక పార్టీ తరతమ భేదం లేకుండా ఓటర్లందరికీ డబ్బు ఎరవేసింది. కాని ప్రస్తుతం ట్రెండ్ మారింది. అన్ని పార్టీలూ తమ ఓటు బ్యాంకుకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి వారికే డబ్బులు పంచుతున్నారు. ఇది చిత్రంగా అనిపించినా వాస్తవమే. పోటీలో ఉన్న పార్టీలు మొత్తం ఓటర్లలో 70 నుంచి 80 శాతం మందిని పంపిణీకి అర్హులుగా గుర్తిస్తున్నాయి. ఆ శాతంలో తమ పార్టీ ఓటు బ్యాంకును లెక్కలోకి తీసుకుని ఆ జాబితానే అధిష్ఠానానికి పంపిస్తున్నాయి. అంటే ఎవరి సొంత ఓట్లు వారే కొనుక్కుంటున్నారన్నమాట. మరి పార్టీకి అభిమానంతో ఓటేస్తున్న వారు ఎవరన్నది అన్వేషించాలి. వదిలేసిన 20 నుంచి 30శాతం మందిలో కాసులకు ఇష్టపడని కొన్ని సామాజికవర్గాల ఓటర్లు, అభ్యర్థుల అభిమానులు, తటస్థ ఓటర్లు, ఓటింగ్‌కు వెళ్లని వారు ఉంటారు. ఈ ఓటర్లే పోటీలో ఉన్న అభ్యర్థుల భవిష్యత్తును నిర్ణయించే అవకాశం ఉందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

గుర్తేడులో ట్రైల్ రన్‌కు వచ్చిన వాయుసేన హెలికాప్టర్



తుపాకీ నీడలో..

రంపచోడవరం, మే 11: రంపచోడవరం మన్యం నియోజకవర్గంలో ఎన్నికలు అధికారులకు కత్తిమీద సాములా మారాయి. మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా గుర్తింపు ఉన్న ఈ మన్యం నియోజకవర్గం మొత్తం దాదాపుగా తుపాకీ నీడలోకి వెళ్లిపోయింది. సి.ఆర్.పి.ఎఫ్, ఇతర ప్రత్యేక పోలీసు బలగాలు, సాధారణ పోలీసులతో కలిపి సుమారుగా 4 వేలకు పైగా పోలీసులను ఇక్కడ ఎన్నికల కోసం వినియోగిస్తున్నారు. గత వారం రోజులుగా మావోయిస్టు ప్రభావిత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాల్లోనూ, వాటి సరిహద్దుల్లోనూ అనునిత్యం కూంబింగ్ కొనసాగుతోంది. మరోపక్క ఎన్నికల సిబ్బందిని ఈ సమస్యాత్మక గ్రామాలకు తరలించే ప్రణాళికలను రంపచోడవరం రిటర్నింగ్ అధికారి ప్రశాంత్‌కుమార్, రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ అడహళ్లి అమలు చేస్తున్నారు. ఆరు పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బందిని, సామగ్రిని తరలించి, తిరిగి రప్పించేందుకు వాయుసేనకు చెందిన 3 హెలికాప్టర్లను రప్పించారు. శనివారం ఈ హెలికాప్టర్లుతో వై.రామవరం మండలం గుర్తేడు వరకూ ట్రైల్ రన్‌ను కూడా నిర్వహించారు. ఈ గిరిజన నియోజకవర్గం 6 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న 11 మండలాల్లోని సుమారు 800 ఆవాసాలకు చెందిన 399 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఇక్కడ సుమారు 239 క్లిష్టమైన గ్రామాలను గుర్తించారు. ఇక్కడ ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు ఈ నియోజకవర్గంలో ఎక్కువగా ఉండటంతో పోలీసు యంత్రాంగం ప్రత్యేక భద్రతా, బందోబస్తు ఏర్పాట్లు చేయగా, మావోయిస్టు అత్యంత ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలు తుపాకీ నీడలోకి వెళ్లిపోయాయి. సుమారుగా 3 వేల మంది వరకూ ఎన్నికల కోసం సిబ్బందిని వినియోగిస్తున్నారు. 76 రూట్లలో 59 సెక్టార్లను ఏర్పాటు చేశారు. సుమారు 200 వరకూ వాహనాలను ఈ ఎన్నికల కోసం వినియోగిస్తున్నారు. వై.రామవరం మండలం గుర్తేడు, పాతకోట, ఇర్లవాడలో ఉన్న 7 పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని, సామగ్రిని తరలించేందుకు 3 వాయుసేన హెలికాప్టర్లను రప్పించారు. చింతూరు మండలంలో మావోయిస్టుల ప్రభావిత రెండు పోలింగ్ కేంద్రాలను సురక్షిత ప్రాంతాలకు మార్చుతూ ఆ కేంద్రాల పరిధిలోని 9 గ్రామాల్లోని 1447 మంది ఓటర్లను తరలించేందుకు 28 వాహనాలను కూడా ఏర్పాటు చేశారు.

మీ చీరలు మాకొద్దు!



చీరలను తిరస్కరిస్తున్న ఓటర్లు

ఆత్రేయపురం, మే 11: అధికార పార్టీ తాయిలాలను కొన్నిచోట్ల ఓటర్లు స్వచ్ఛందంగా తిరస్కరిస్తున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి పులి మెరక వీధి, గుండం చేను ప్రాంతాల్లో శనివారం సాయంత్రం అధికార పార్టీకి చెందిన వ్యక్తులు ఇంటింటికీ వెళ్లి చీరలు పంపిణీ చేశారు. మహిళలు వాటిని తీసుకోకుండా గుట్టలుగా రోడ్డుపై పాడేశారు. దీంతో చేసేది లేక సదరు పంపిణీదారులు ఆ చీరలను తీసుకెళ్లిపోయారు.

నాసిరకం చీరలపై ఆగ్రహం



చీరలను తిరస్కరిస్తున్న మహిళలు

ఆలమూరు, మే 11: నాసిరకం చీరలు ఇవ్వడంపై మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పినపళ్ల, మడికి, మూలస్థానం గ్రామాలకు చెందిన మహిళలు నాలుగు రోజుల క్రితం ఇచ్చిన చీరలను వైసీపీ నాయకుల ఇళ్ల ముందు పడేశారు. ఇవేం చీరలంటూ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

కుక్కర్‌కు కూపన్లు

ఆత్రేయపురం, మే 11: సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అధికార పార్టీ నాయకులు సామదాన దండోపాయాలు ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు సిల్వర్ కాయిన్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఓటరుకు రూ.2వేలు చొప్పున నగదు అందజేశారు. మేం గెలిచిన తర్వాత ఈ కూపను తీసుకెళ్లి ఈ ప్రాంతంలో ఏ షాపులో ఇచ్చినా ప్రెషర్ కుక్కర్ ఇస్తారని ప్రస్తుతం ఓటర్లకు కూపన్లు ఇస్తున్నారు..

దివ్యాంగులకు ఉచిత రవాణా

ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోడానికి ఎన్నికల సంఘం అన్ని విధాలా ఏర్పాట్లు చేసింది. ఏ ఒక్క ఓటరు కూడా అసౌకర్యం వల్ల ఓటు వేయకుండా ఉండరాదనే ఉద్దేశంతో చర్యలు తీసుకొంది. దీనిలో భాగంగా దివ్యాంగ ఓటర్లకు ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించింది. పోలింగ్ కేంద్రాల వద్ద వారికి సహాయం చేయడానికి వలంటీర్లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద తప్పని సరిగా దివ్యాంగులు పోలింగ్ గదిలోకి వెళ్లడానికి వీలుగా ర్యాంపులను నిర్మించారు. దివ్యాంగుల కోసం 'సాక్షం (saksham)' అనే యాప్‌ని ఎన్నికల సంఘం రూపొందించింది. దివ్యాంగులు ఆ యాప్‌ని వారి సెల్‌ఫోన్‌లో గూగుల్ ప్లే ద్వారా డౌన్‌లోడ్ చేసుకొని రిక్వెస్ట్ పంపిస్తే వారికి ఉచిత రవాణా, వలంటీర్ సదుపాయం కల్పిస్తారు.

– రాజమహేంద్రవరం (ఆంధ్రజ్యోతి)

ప్రలోభాలకు గురిచేస్తే..

ఆత్రేయపురం, మే 11: సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వారిపై చర్యలకు ఎన్నికల కమిషన్ పటిష్టమైన చట్టాలు రూపకల్పన చేసింది. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రత్యేక టీమ్, అబ్జర్వర్లను సైతం నియమించింది. అభ్యర్థులు ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే ఐపీసీ 171 (హెచ్) ప్రకారం ద్వారా చర్యలు చేపట్టాలి. ఓటర్లకు డబ్బులు పంచితే ఐపీసీ 171 (బి) సెక్షన్ కింద కేసు నమోదు చేయాలి. ఓటర్లను ఒత్తిడికి గురిచేయడాన్ని, బెదిరించడాన్ని తీవ్ర నేరంగా పరిగణిస్తారు. బాధ్యులపై ఐపీసీ 171 (సి) చట్టం కింద కేసు నమోదు చేయొచ్చు. కానుకలు పంపిణీ చేయడం నేరం. విందు, వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయకూడదు. నిబంధనలను అతిక్రమిస్తే ఐపీసీ 171 (ఇ) చట్టం కింద శిక్షార్హులు. ఎన్నికల్లో ఓ వ్యక్తి మూడు క్వార్టర్లకు మించి మద్యం తీసుకెళ్లడమూ నేరమే. భారీ మొత్తంలో మద్యం తీసుకెళ్తే అబ్కారీ చట్టం కింద కేసు నమోదు చేయవచ్చు.

ఏజెన్సీ సమాచారం

పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేస్తాం

● రోడ్ షోలో కొత్తపల్లి గీత, మిరియాల శిరీషాదేవీ



రేఖపల్లిలో మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి శిరీషా, ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత

వరరామచంద్రాపురం, మే 11: పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తిచేసి, నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందిస్తామని అరకు పార్లమెంట్ అభ్యర్థిని కొత్తపల్లి గీత, రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థిని మిర్యాల శిరీషా అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వీఆర్‌పురం మండలానికి వచ్చిన వారు రేఖపల్లి జంక్షన్‌లో మాట్లాడుతూ ఐదేళ్లలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రజలకు చేసింది ఏమీలేదని వారన్నారు. పోలవరం నిర్వాసితులను గాలికి వదిలేశారని వారన్నారు. రేఖపల్లి బీసీ కాలనీని 41 కాంటూన్‌లో చేరుస్తామని హామీఇచ్చారు. టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు జంగాల మల్లిఖారునరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి శిరీషా సమక్షంలో పలు కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

ఓటుతో వైసీపీని తరిమికొట్టాలి



రోడ్డు షోలో మాట్లాడుతున్న కొత్తపల్లి గీత

ఎటపాక: వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే.... ఏజెన్సీలో వైసీపీని ప్రశ్నించినవారు, ఎదురు తిరిగినవారు శవంతో డోర్‌డెలవరీ అవుతారని, అలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించి, చంద్రబాబును సీఎం చేయాలని ఎన్డీఏ కూటమి అరకు పార్లమెంట్ అభ్యర్థిని కొత్తపల్లి గీత, ఎన్డీఏ కూటమి రంపచోడవరం అభ్యర్థిని మిరియాల శిరీషాదేవీ అన్నారు. శనివారం తోటపల్లి గ్రామంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఎన్నికల రోడ్‌షోను నిర్వహించారు. ఏజెన్సీలో వైసీపీ ఎమ్మెల్సీ అరాచకాలు పెరిగిపోయా యని, వారికి దోచుకోవడం తప్ప, ప్రజల కోసం పనిచేయడం తెలియదన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కిలారి వెంకన్న, నలజాల శ్రీకాంత్ చౌదరి, రావిమాధవ రావు, మోసం రాజులు, దొంతు మంగేశ్వరరావు, బాచినేని మల్లేశ్వర రావు, మండలాధ్యక్షుడు పుట్టి రమేష్, బీజేసీ మండలాధ్యక్షుడు మోదుగు పెరమయ్య బొల్లా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి విస్తృత ప్రచారం

మోతుగూడెం: ప్రచారంలో భాగంగా ఆఖరిరోజు కూటమి అభ్యర్థులు నాయకులు, కార్యకర్తలు మోతుగూడెం పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. మోతుగూడెం మార్కెట్ సెంటర్‌లో టీడీపీ ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాక్షసపాలనకు రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు. మోతుగూడెం పంచాయతీ పరిధిలో ఎంపీటీసీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాబలం బాబు సూపర్ చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను మేనిఫెస్టోను వివరించారు. ప్రజలందరూ సహకరించాలని కూటమి అభ్యర్థులు కొత్తపల్లిగీత, మిరియాల శిరీషని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు, టీడీపీ సీనియర్ నాయకులు పాసి రమణ, వార్డు మెంబర్ ఓలయ్య యేసు, జనసేన నాయకులు భీమరాజు, రాంప్రసాద్, సాయి గౌతమ్, తదితరులు టీడీపీ, జనసేన,బీఈజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్వాసితులకు అండగా ఉంటా

కూనవరం: కూనవరం నిర్వాసితులకు తాను అండగా ఉంటానని అరకు పార్లమెంటు బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి గీత అన్నారు. శనివారం రంపచోడవరం అసెంబ్లీ అభ్యర్థి మిరియాల శిరీషతో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో పోలవరం నిర్వాసితులకు అన్యాయం జరిగిందన్నారు. తూతూమంత్రంగా సర్వేలు జరిపించి ఎటువంటి పరిహారం ఇవ్వలేదన్నారు. జగన్ ప్రభుత్వంలో అన్ని అక్రమాలే జరిగాయన్నారు. సంక్షేమం పేరుతో జగన్ ప్రజలను మోసం చేశారన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

మోతుగూడెం, మే11: చింతూరు మండలపరిధిలో ఉన్న పొల్లూరు గ్రామంలో శ్రీ దుర్గ మల్లేశ్వరస్వామిదేవస్థానంలో ఉన్న శ్రీ సాయిబాబా వారి 31వ వార్షికోత్సవం సందర్భంగా అయినవిల్లి కుమారస్వామిశర్మ ఆధ్వర్యంలో ఉదయం6 గంటల నుంచి సాయిబాబాకి అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొల్లూరు, మల్లవరం గ్రామాల పేదలకు, వృద్ధులకు దేవస్థానం తరుపున 80 మందికి దుప్పట్లు పంచిపెట్టారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు సతీష్‌కుమార్, శివరామకృష్ణ, పేపకాయల శ్రీను, రమేష్ రమణ, గోవిందరాజు, భక్తులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

● రిటర్నింగ్ అధికారి ప్రశాంత్‌కుమార్

రంపచోడవరం, మే 11: సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఎన్నికల సామాగ్రి అధికారులు, సిబ్బందికి అందించేందుకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 23 రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు. 399 పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు, 59 మంది సెక్టార్ అధికారులు, 73 మంది రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే కె.దేవేంద్రుడు, తహశీల్దార్లు నజీ ముల్లా, కృష్ణజ్యోతి, ఏపీ రమణ, సత్యనారాయణ, చలపతిరావు, నాగమణి, సత్య సులోచన, నాగరాజు, డీటీలు బి.రాజు, స్వామి, ఎ.సత్యనారాయణ, శివ, శ్రీధర్, చైతన్య, సరిత, వీరభద్రరావు, రవీంద్రబాబు, విశ్వనాథ్, డీఎల్‌పీవో రఘునందన్, ఎంపీ డీవోలు హరికృష్ణ, వీరకిషోర్, సీడీపీవో సంధ్యారాణి, ఏఎంవో శ్రీహరి పాల్గొన్నారు.

వాహనాల నిలుపుదలకు పార్కింగ్ ఏర్పాటు

రంపచోడవరం, మే 11: ఎన్నికల అధికారులు, సిబ్బందికి వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్‌కుమార్ తెలిపారు. సెక్టార్ అధికారుల వాహనాలకు స్థానిక లెనోరా ఆసుపత్రిలో పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఎటపాక, చింతూరు, కూనవరం, వీఆర్‌పురం, వై.రామవరం ఎన్నికల సిబ్బందికి తరలించే బస్సులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, రంపచోడవరం, దేవీపట్నం, గంగవరం, రాజవొమ్మంగి, అడ్డతీగల మండలాలకు తరలించి వాహనాలను లెనోరాకళాశాలలో పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు.

భారీ వాహనాలకు ప్రవేశం లేదు

రంపచోడవరం, మే 11: మారేడుమిల్లి-చింతూరు ఘాట్ రోడ్డులో ఆదివారం నుంచి మంగళవారం వరకు భారీ వాహనాలకు అనుమతి లేదని రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్‌కుమార్ తెలిపారు. సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టామన్నారు.

ఆదిరెడ్డికి శ్రీనివాస్‌కు అపజయం లేదు

● మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు

రాజమహేంద్రవరం సిటీ, మే 11: రాజమహేంద్రవరం ప్రజలు నా కుటుంబ సభ్యులు మమ్మల్ని ఎప్పుడూ ఆదరిస్తూనే ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. తన కార్యాలయంలో ఆయన శనివారం మధ్యాహ్నం మీడియాతో మాట్లాడారు. తన భార్యను మేయర్‌గాను, తనను ఎమ్మెల్సీగాను, తన కోడల్ని ఎమ్మెల్యేగాను గెలిపించారన్నారు. ఓరుగాలిలో సైతం రాజమహేంద్రవరం ప్రజలు మాకు పట్టంకట్టారని చెప్పారు. ఈ ఎన్నికల్లో తన కుమారుడు ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను అఖండమెజార్టీతో గెలిపించబోతున్నారని చెప్పారు. రాజమహేంద్రవరం ప్రజలు చాలా సంస్కార వంతులన్నారు. ఈనగరానికి చరిత్ర వుందన్నారు. ప్రస్తుతం ఎలా ఉందంటే బ్లేడ్ బ్యాచ్‌లు, గంజాయి బ్యాచ్‌లకు అడ్డాగా మారిందన్నారు. కూటమి అధికారంలోకి వస్తుందని వెంటనే ఈబ్యాచ్‌లను అరికడతామన్నారు. నగరంలో తాను గతంలో తీసుకువచ్చిన అనేక అభివృద్ధి పనుల శాంక్షన్లను నిర్లక్ష్యం చేశాడన్నారు. భరత్ రామ్ ఏమీ చేయ్యలేదని గోపాలన గర్‌పుంత రోడ్డులో అన్‌రిజిష్టర్డ్‌గా ఉన్న పట్టాల సమస్యలను వారు అతని దృష్టికితీసుకువెళితే పట్టించుకోలేదన్నారు. కూటమిఅధికారంలోకి వచ్చాక సర్వహక్కులు కల్పించేలా చేస్తామన్నారు. నగరంలో మల్టీపర్పస్ ఇంటర్నేషనల్ స్టేడియం తీసుకువస్తామని, గోదావరి రివర్ ఫ్రంట్ నిర్మిస్తామన్నారు. దానికి గతంలో 22 కోట్లతో తీసుకువచ్చామని కాని భరత్‌రామ్ దానికి పక్కనపెట్టాడన్నారు. హ్యాపీస్ట్రీట్ అని తెచ్చాడు, ఈట్ స్ట్రీట్‌లను అనువుగాలేని చోట్ల పెట్టాడు. మెయిన్ రోడ్డులో సెంటర్ లైటింగ్ పెట్టి రూ.32 లక్షలు ఖర్చుచేసి ప్రజాధనం దుర్వినియోగం చేసాడన్నారు.

మన్యంలో పోలింగ్ మధ్యాహ్నం 4 గంటల వరకే!

రంపచోడవరం, మే11: రంపచోడవరం మన్యం నియోజకవర్గంలో పోలింగ్‌ను ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకే నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఇతర ప్రాంతాలలో సాయంత్రం ఆరు గంటల వరకూ పోలింగ్‌కు అవకాశం ఇచ్చారు. అరకు పార్లమెంటు పరిధిలో ఐదు సెగ్మెంట్లు మావోయిస్టు ప్రభావితమైనవి కావడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. మధ్యాహ్నం నాలుగు గంటలవరకూ లైన్లో ఉన్న వారందరికీ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని ఇస్తున్నారు.

ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించండి

● ఆఖరిరోజు భారీ రోడ్ షోలో కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి

● అడుగడుగునా ఘనస్వాగతం పట్టిన ప్రజలు



రోడ్ షోలో మాట్లాడుతున్న కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, హాజరైన ప్రజలు

రాజమహేంద్రవరం సిటీ, మే 11: సార్వత్రిక ఎన్నికల ప్రచారాంఖం ముగిసింది. రాజమహేంద్రవరంలో సిటీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ శనివారం నగరంలో భారీ రోడ్ షో నిర్వహించారు. స్థానిక లాలాచెరువులోని 1వ డివిజన్ నుంచి రోడ్ షో ప్రారంభమైంది. ఈ రోడ్ షో నగరంలో అన్ని ప్రధాన కూడళ్లను కలుపుకుని 42 డివిజన్ల మీదుగా సాగింది. తొలుత లాలాచెరువు వద్ద ప్రారంభమైన ఈ రోడ్‌షోలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, జనసేన సిటీ ఇంచార్జీ అనుశ్రీ సత్యనారాయణ, ఉమామర్కండేయస్వామి దేవాస్థానం మాజీ చైర్మన్ యిన్నమూరి దీపు, నగర అధ్యక్షుడు వైశ్రీనులతో కలిసి ఆదిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు. రోడ్‌షో అంతా ప్రజలను అప్యాయంగా పలుకరించుకుంటూ అభివాదాలుచేస్తూ, నమస్కరిస్తూ, విక్టరీ సింబల్ చూపిస్తూ ముందుకు సాగారు. గుమ్మడికాయలు దిష్టితీసి హారతుల ఇచ్చి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా అన్ని కూడళ్లలో ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడారు. తన బ్యాలెట్ నెంబరు 1 తన గుర్తు సైకిల్ అని ఈనెల 13న జరిగే ఎన్నికల్లో తనకు సైకిల్ గుర్తుపైన, కూటమి ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. రాజమహేంద్రవరం ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం తనకు కల్పించాలని కోరారు. అభివృద్ధికి సుందరీకరణకు తేడా తెలియని కనీస అవగాహనలేని మార్గాని భరత్‌రామ్‌చేతిలో రాజమహేంద్రవరం గత ఐదేళ్లుగా సర్వనాశనం అయ్యిందన్నారు. ఇళ్ల పట్టాల పేరుతో ఇళ్లు వస్తుందని ఆశగా ఎదురుచూసిన పేదప్రజలను మోసం చేశాడన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఓట్లు దండుకునేందుకు ఎందు కూ పనికిరాని పట్టాలు ఇచ్చి మోసం చేశాడన్నారు. లేని భూమికి పట్టాలు ఇచ్చి మోసం చేశాడన్నారు. ఎక్కడుందో తెలియని స్థలాన్ని కొనుగోలు చేసి దాని ద్వారా వచ్చిన కమిషన్‌తో ఇప్పుడు ఎన్నికల్లో ఖర్చుచేస్తున్నారని ఆరోపించారు. ప్రజలను ఇన్ని రకాలుగా నష్టం చేకూర్చిన వ్యక్తులు మనకు ప్రజాప్రతినిధులుగా అవసరం లేదన్నారు. 13న సోమవారం జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లువేసి తనను ఎమ్మెల్యేగాను, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న దగ్గుబాటి పురందేశ్వరిని కమ లం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఒక నియంత జగన్‌తో ఐదేళ్లుగా మనమంతా యుద్ధం చేస్తున్నామని ఈ యుద్ధంలో న్యాయనిర్ణేతలు ఓటర్లే అని అన్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే మన బతుకులు చిద్రం కాకతప్పదన్నారు. మన భవిష్యత్ అంధకారం కాకుండా చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అందుకు చంద్రబాబు పాలనలో పేదరికమే కొలమానంగా పథకాలన్నీ దరిచేరాలంటే కూటమిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఓటర్లు కంకణబద్ధులై కూటమికి అండగా నిలవాలన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమ పాలన అందిస్తామన్నారు. ప్రతీవర్గానికి మేలు జరుగుతుందని, జగన్ మూసివేసిన అన్నాక్యాంటీన్లను తెరచి పేదలకు అంకితం చేస్తామన్నారు. నాసికరం మ ద్యంతో అనేక కుటుంబాలను రోడ్డున పడేశారని అన్నారు. ఇసుక, మట్టి, మైన్ పేరుతో రాష్ట్రాన్ని దోచేశారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే కూటమిని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కడలి రామకృష్ణ, బుడ్డిగ రాధా, కొయ్యల రమణ, మొకమాటి సత్యనారాయణ, మరుకుర్తి రవియాదవ్, కవులూరి వెంకట్రావు, చాపల చిన్నరాజు, కందికొండ అనంత్, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




రోడ్‌షోలో కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి, జనసేన ఇన్‌చార్జి అనుశ్రీ, నగర అధ్యక్షుడు శ్రీను, రంగంబాబు



రోడ్డు షోలో పాల్గొన్న నాయకులు

ఎన్నికల సామగ్రి పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

రాజానగరం, మే 11: 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా రాజానగరం నియోజకవర్గానికి అవసరమైన పోలింగ్ సామగ్రి పంపిణీకి ఆదికవి నన్నయ యూనివర్శిటీలో శనివారంరాత్రి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాజానగరం నియోజకవర్గాన్ని 20రూట్లుగా విభజించినట్లు ఎన్నికల అధికారులు తెలియజేశారు నియోజకవర్గంలోని కోరుకొండ, సీతానగరం, రాజానగరం మూడు మండలాల్లోని 216 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఎన్నికల సిబ్బందితో పాటుగా ఎన్నికల సామగ్రిని తరలించేందుకు 60 బస్సులు నన్నయ ప్రాంగణానికి ఇప్పటికే చేరుకున్నాయి. నియోజకవర్గంలో 2,16,491 మంది ఓటర్లు ఉండగా, వీరిలో పురుషులు 1,06,879 మంది కాగా, 1,09,606 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్ 6 మంది ఉన్నారు. ప్రశాంత వాతావరణలో పోలింగ్ నిర్వహణ కోసం పీవో, ఏపీవో, ఓపీలతో కలిసి మొత్తంగా 1400 మంది సిబ్బందిని నియమించారు.

సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు

కడియం, మే 11: రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కడియం మండలంలో 13న జరిగే ఎన్నికలకు సంబంధించి మండలవ్యాప్తంగా 78పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో లోపల, బయట మొత్తం 156 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియ సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుంది. పోలింగ్ బూత్‌లవద్ద తాగునీరు, లైటింగ్, ఫ్యాన్లు, సామియానా, వీల్‌చైర్లు వంటివి ఏర్పాటుచేశారు.

ఎన్నికల సంఘం తప్పులు చేస్తోంది

●మేడా శ్రీనివాసు

రాజమహేంద్రవరం సిటీ, మే 11 : రాజమహేంద్రవరం పార్లమెంట్‌కు పోటీ చేస్తున్న తనకు గాజుగ్లాస్ గుర్తు కేటాయించిన ఎన్నికల సంఘం మళ్లీ టెన్5 ప్రకారం నోటీసులు జారీ చేసి గుర్తును వెనక్కితీసుకున్నట్లు చెప్పడం ఎంతవరకు న్యాయమని దీనిపై తాను హైకోర్టుకు వెళ్లానని రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మేడా శ్రీనివాస్ అన్నారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో హైకోర్టును తాను ఆశ్రయిస్తే నాకు ఎన్నికల్లో గెలిచిన ఎంపీని చాలెంజ్ చేస్తూ నాకు న్యాయస్థానం లిబర్టి ఇచ్చిందన్నారు. అంటే ఎన్నికల కమిషన్ తప్పులు చేసిందని న్యాయస్థానం నమ్మిందని చెప్పారు. ఎన్నికల కమిషన్ చాలా అక్రమమైన విధానంలో వెళ్తొందన్నారు. మరొక పక్క విచ్చల విడిగా ఓటర్లకు ప్రలోభాలకు గురిచేస్తూ డబ్బులు పంచుతుంటే ఎన్నికల సంఘం ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రపతి స్పందించి వారికి ఉన్న అసాధరణ అధికారాలను ఉపయోగించి ఈ ఎన్నికల ప్రక్రియపై విచారణ చేపట్టాని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించి తాను పోటీలో ఉన్నానని చెప్పారు. కాని తన న్యాయపోరాటం ఆగదన్నారు.



వెంకటనగరంలో ప్రచారం నిర్వహిస్తున్న గోరంట్ల, ఆయన కుమార్తె శిరీష




ప్రచారం నిర్వహిస్తున్న గోరంట్ల బుచ్చయ్యచౌదరి

రాష్ట్రానికి సుపరిపాలన అందిస్తాం

● వెంకటనగరం ప్రచారంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి




ప్రచారంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

కడియం/రాజమహేంద్రవరంరూరల్, మే 11: రాజమహేంద్రవరంరూరల్ నియోజకవర్గం వెంకటనగరంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆయన కుమార్తె కంఠమనేని శిరీషలు పాల్గొన్నారు. గంగిన హనుమంతరావు, నున్న కృష్ణ, గంగిన నాని సారథ్యాన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ రాబోయేది కూటమి ప్రభుత్వమే అన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, మోదీ సారథ్యంలో ఎన్డీయే కూటమిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సుపరిపాలన అందిస్తామని తెలిపారు. చంద్రబాబునాయుడు ప్రజాగళంతో విడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అధికారంలోకి రాగానే ఉమ్మ డి మేనిఫెస్టోలో రూపొందించిన ప్రకారం 50 ఏళ్లకే రూ. 4 వేలు పెన్షన్ అందించనున్నట్లు గోరంట్ల తెలిపారు. కేంద్ర జలమిషన్ ద్వారా సురక్షితత్రాగునీరు పథకం, ఇంటింటికీ మంచినీటికుళాయి ఏర్పాటుచేస్తామని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా ప్రణాళిక రూపొందించామని, నిరుద్యోగ యువతకు రూ.3వేలు ఇస్తామని తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ పథకాలను పునరుద్ధరించి, ప్రత్యేక కమిటీ ఏర్పాటుచేసి అర్హులైన ప్రతీఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు పలికి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా బలపరిచిన తనకు సైకిల్ గుర్తుపైనా, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి బీజేపీ-కమలం గుర్తుపైనా ఓటేసి విజయం చేకూర్చాలని గోరంట్ల విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అన్యాయంగా జైలులో పెట్టారు : ఆదిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, మే 11 :సరిగ్గా ఏడాదిక్రితం ఇదే రోజుల్లో తన కుటుంబాన్ని చేయని తప్పులకు ఇబ్బందులకు గురిచేశారని తన తండ్రి మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, తనను జైలుకు పంపారని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ గుర్తుచేసి ఆవేదన వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం తిలక్‌రోడ్డులోని ఎన్నికల పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన, జనసేన నగర ఇంచార్జీ అనుశ్రీ సత్యనారాయణ, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ యెనుముల రంగబాబు, జనసేన నగర అధ్యక్షుడు వైశ్రీనులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడారు. ఇదే 11న తాను తన తండి జైలు నుంచి విడుదలయ్యామన్నారు. తన తల్లిని ఇంట్లో లేకుండా ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఆ సమయంలో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు కొండంత అండగా నిలిచారని దీనిని తాను మర్చిపోలేనన్నారు. అమరావతి రైతులు పాదయాత్ర, మహానాడు, కార్యక్రమాలు సమర్థవంతంగా చేసామని, వైసీపీ అరాచకాలను ఎప్పటికప్పుడు అడ్డుకున్నామని చెప్పారు. రైతుల పాదయాత్ర సమయంలో రాజమహేంద్రవరంలో మతకల్లోలం సృష్టించాలని భరత్ రామ్ ప్రయత్నించగా తిప్పికొట్టామన్నారు. తమ నాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఆరంభించిన నాటి నుంచి ప్రతీ మైలురాయి అధిగమిస్తే అందులో తాము ఉత్సాహంగా పాల్గొని ఉత్సవాలు చేసామన్నారు. తమ అధినేత చంద్రబాబును స్కిల్ డవలప్‌మెంట్ స్కాం అంటూ అన్యాయంగా అరెస్టు చేసి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో పెడితే ఇక్కడి నుంచే 53 రోజులు ఉద్యమాలు చేసామని తొమ్మి భువనేశ్వరమ్మ ఇక్కడే సత్యమేవ జయతే దీక్ష చేసి ఉద్యమాన్ని ప్రారంభించారని అన్నారు.

కూటమితోనే అభివృద్ధి సాధ్యం

● శ్రీరంగపట్నం రోడ్ షోలో కూటమి అసెంబ్లీ అభ్యర్థి బత్తుల



సమావేశంలో మాట్లాడుతున్న కూటమి అభ్యర్థి బలరామకృష్ణ, వెంకటలక్ష్మి

రాజానగరం(కోరుకొండ) మే 11 : కూటమితోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అఖండమెజార్టీతో గెలిపించి, రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని రాజానగరం నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ కోరారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి కుమార్తె నివేదిత రాష్ట్ర టీడీపీ కార్యదర్శి రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడ్డువెంకటరమణచౌదరి, బీజేపీ ఇన్‌చార్జ్ నీరుకొండ వీరన్నచౌదరిలతో కలిసి కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో శనివారం రోడ్ షో నిర్వహించారు. ఈసందర్భంగా బత్తుల మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తనను కూటమి తనను గెలిపిస్తే రాజానగరం నియోజకవర్గంలో బ్లేడ్ బ్యాచ్‌లు, గంజాయి బ్యాచ్‌లు సంస్కృతిని సమూలంగా నిర్మూలించి, ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. జనసేన. బీజేపీ, టీడీపీ కూటమి అభ్యర్థులకు గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ప్రజాస్వామ్య బద్ధంగా తనను ఎదుర్కొనలేక ప్రత్యర్థులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. విజ్ఞులైన ఓటర్లు దీనిని గమనించి ఈవిఎంలోని 5వ నెంబరులో గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి తమకు విజయం చేకూర్చాలని కోరారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి కుమార్తె నివేదిన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తన తల్లి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బత్తుల బలరామకృష్ణను ఆశీర్వదించాలని అభ్యర్థించారు.

సేవకుడిగా పనిచేస్తా...

రాజానగరం నియోకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ అన్నారు. పార్టీ కార్యాయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన సతీమణి వెంకటలక్ష్మితో కలిసి మాట్లాడారు. కరోనా కష్ట కాలంలో అందరి అందుబాటులో ఉంటూ అనేక సేవలందించామన్నారు. లోక కళ్యాణం కోసం దేవాలయాలు, చర్చిలు నిర్మించామని, రాజకీయాలు కోసం రాలేదని, ప్రజలకు సేవలందించాలనే ఉద్దేశంతోనే సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చానని, తనకు ఒక్క అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గంలో జరుగుతున్న గంజాయి, బ్లేడు బ్యాచ్‌లను నిర్మూలనతో పాటుగా అక్రమ ఇసుక, మట్టి దోపిడీలను అరికడతామన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చి విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తాను. ఒక్క చాన్స్ ఇస్తే రాబోయే ఐదేళ్లలో రాజానగరం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గంలో డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి పాటు పడతామన్నారు. ఈవీఎంలో 5వ నెంబరులో ఉన్న గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలన్నారు. పార్లమెంట్ కూటమి అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

●నరసాపురం గ్రామంలో వైసీపీకి చెందిన పలువులు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీవీఆర్ సమక్షంలో శనివారం టీడీపీలో చేరారు. వీరందరికి బీవీఆర్ టీడీపీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

● నియోజకవర్గంలోని కోరుకొండ మండలం కోటి గ్రామంలో ఎన్డీయే అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి కుమార్తె నివేదిత టీడీపీ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణతో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



శ్రీరంగపట్నంలో రోడ్ షోలో పాల్గొన్న కూటమి అభ్యర్థి బత్తుల, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీవీఆర్



గ్రామ దేవతను నమస్కరిస్తున్న బత్తుల బలరామకృష్ణ



పాదయాత్ర చేస్తున్న టీడీపీ ఇన్‌చార్జ్ బీవీఆర్, నివేదిత

ఓటర్లకు జిల్లాలో ఓటు అంబాసిడర్ పోటీలు


● ఓటేసి, ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేయాలి

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం, మే 11 (ఆంధ్రజ్యోతి): ఓటర్లలో మరింత చైతన్యం పెంచడం కోసం, ఒకరిని చూసి మరొకరు ఓటువేయడానికి పోటీ పడడం కోసం ఈనెల 13న పోలింగ్ రోజున జిల్లాలో ఓటు అంబాసిడర్ పేరుతో వీడియో, ఫోటో బైట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డా.కె.మాధవీలత తెలిపారు. ఈమేరకు శనివారంరాత్రి ఆమె ఒక ప్రకటన జారీ చేశారు. 13న ఓటు వేసిన తర్వాత ప్రతీఒక్కరూ ఫోటో, గానీ, గ్రూపు ఫోటోగానీ, వీడియోగానీ తీసుకుని, వాటికి హ్యాష్‌ట్యాగ్ ఓటుఈజీ అని అనుసంధానం చేసిసామాజిక మాధ్యమాలలో అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి ధృవపత్రం జారీ చేస్తామని, అంతేకాక ఉత్తమ ఫోటోలు, వీడియోలకు నగదు బహుమతి కూడా ఇస్తామన్నారు. నేనూ ఓటు వేస్తున్నాను. మీరూ ఓటు వేయాలని ఆమె పిలుపు ఇచ్చారు.

● 12గుర్తింపు కార్డులు

ఓటు వేయడానికి వచ్చినపుడు ఓటరు కచితంగా ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఏదోఒక గుర్తింపు కార్డు కూడా తెచ్చుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డా.కె.మాధవీలత తెలిపారు. మొత్తం 12 గుర్తింపు కార్డులు ఉన్నాయని, వాటిలో ఎపిక్‌కార్డు, పాసుపోర్టు, డ్రైవింగ్ లైసెన్స్ ఆధార్‌కార్డు, పాన్‌కార్డ్, ఫోటోతో బ్యాంక్ పాసుబుక్, పాస్‌బుక్, సేవా గుర్తింపు కార్డు, ఉపాధి హామీ జాబ్‌కార్డు, స్మార్ట్ ఐడీకార్డు, పిడబ్ల్యుడీ ఐడీ కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు, ఎంపీ, ఎంఎల్‌సీ, ఎంఎల్ఏ ఐడీ కార్డులలో ఏదో ఒకటి ఉపయోగించుకోవచ్చన్నారు.







గెలుస్తాం : కాకినాడలో పవన్‌తో అభ్యర్థుల సమైక్య నినాదం

నీ కష్టం తీరుస్తా : రైతుతో పవన్

ముగ్ధుడై.. ముద్దాడుతున్న స్టార్‌క్యాంపైనర్ జానీమాస్టర్

బాబాయ్‌ని గెలిపించండి.. పిఠాపురంలో అభిమానులకు మెగా హీరో రామ్‌చరణ్ అభివాదం



గెలుపు మనదే

వైసీపీ అభ్యర్థులను ఓడించండి..

- పేట్రేగిన ద్వారంపూడి అక్రమాలు
- అధికారమిస్తే.. అంతు చూస్తా
- జనసేన అధినేత పవన్‌కల్యాణ్

అభిమానంతో ఆశీర్వదించండి : కాకినాడలో ఎన్నికల చివరి బహిరంగ సభలో పవన్



కలెక్టరేట్(కాకినాడ),మే11: కాకినాడ నగరాన్ని రౌడీల రాజ్యంగా తయారు చేసి ప్రజలకు భద్రత లేకుండా చేసిన ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిని ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు. కాకినాడ బాలాజీ చెరువు సెంటర్‌లో శనివారం జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల చివరి బహిరంగ సభలో పవన్ మాట్లాడారు. ద్వారంపూడి కాకినాడను గంజాయికి కేపిటల్‌గా మార్చేసి యువత జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. పచ్చటి మడఅడవులను ధ్వంసంచేశారని ధ్వజమెత్తారు. అక్రమంగా బియ్యం రవాణా.. ఆయిల్ మాఫియా ద్వారా కోట్లు ఆర్జిస్తున్నారని విమర్శించారు. కాకినాడలో పేకాట క్లబ్‌లను నడుపుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని విమర్శించారు. ద్వారంపూడి అనుచరులు భూకబ్జాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని.. ఇలాంటి తరుణంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో మరిన్ని అక్రమాలు చేస్తారని హెచ్చరించారు. ద్వారంపూడి తండ్రి సివిల్ సప్లయిస్ ఛైర్మన్‌గా, తమ్ముడు రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉండి అనేక విధాలుగా ఈ కుటుంబం దోచుకుందని ఆరోపించారు. ఇలాంటి ద్వారంపూడిని ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించకపోతే కాకినాడ నగరానికి భవిష్యత్తు ఉండదన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ద్వారంపూడిని నడిరోడ్డుపై మోకాళ్లపై కూర్చోబెట్టి నడిపిస్తానని హెచ్చ రించారు. కాకినాడలో ఆడబిడ్డలు రోడ్డుపై తిరగాలంటే భయపడుతున్నారని.. దీనికి కాకినాడలో ద్వారంపూడికి చెందిన బ్లేడు బ్యాచే కారణమని ఆరోపించారు. యువత ధైర్యంగా ఓటేసి ద్వారంపూడి వంటి రౌడీలను ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. రోజుకోపార్టీ మారుతున్న వైసీపీ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌ను కూడా ఓడించాలన్నారు. కాకినాడ పార్లమెంట్ జనసేన కూటమి అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్, సిటీ అసెంబ్లీ కూటమి అభ్యర్థులు పంతం నానాజీ, వనమాడి కొండబాబులను గెలిపించాలని పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు.

దుర్గాడలో పవన్ రోడ్ షో

పిఠాపురం/గొల్లప్రోలు రూరల్, మే 11: ప్రజలతో కలిసి నడుస్తూ.. సమస్యలు అడిగి తెలుసుకుంటూ.. యువతను అక్కున చేర్చుకుంటూ పిఠాపురంలో జనసేన అధినేత పవన్ చివరి ఎన్నికల ప్రచారంచేశారు. గొల్లప్రోలు మండలం దుర్గాడలో శనివారం మాజీ ఎమ్మెల్యే వర్మతో కలిసి రోడ్‌షో నిర్వహించారు. అడుగడుగునా జననీరాజనం పలికారు. చేబ్రోలు వై.జంక్షన్ నుంచి బైపాస్ రోడ్డులోని తన నివాసం వరకూ పాదయాత్రగా నడిచారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు బాధితుడనంటూ ప్లకార్డు ప్రదర్శించిన దుర్గాడకు చెందిన గంగాధర్‌తో కలిసి నడిచారు. కాగా పిఠాపురంలోని పాదగయ క్షేత్రాన్ని మెగా పవర్‌స్టార్ రామచరణ్ శనివారం సందర్శించారు. తన తల్లి సురేఖ, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌లతో కలిసి పాదగయ క్షేత్రాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు వాహనంలో నిలబడి రోడ్‌షోగా వెళ్లారు. అనంతరం రామచరణ్, పవన్ నివాసానికి వెళ్లి బాబాయ్ పవన్‌తో భేటీ అయ్యారు. ఇద్దరూ బయటకు వచ్చి నివాసం వద్ద అప్పటికే భారీగా తరలివచ్చిన అభిమానులు, జనసైనికులకు అభివాదం చేశారు.

బాబోయ్.. జగన్!





సభలో మాట్లాడుతున్న జగన్.. ఇంటి బాట పట్టిన మహిళలు

- పిఠాపురంలో జగన్ సభ నుంచి జనం పరుగో పరుగు
- ప్రజలకు ప్రత్యక్ష నరకం చూపించిన సీఎం
- నన్ను గెలిపించకపోతే డబ్బులు రావని బెదిరింపు

పిఠాపురం, మే11: జగన్ ఇలా ఇలా అనాలని చెబుతుంటే.. జనం మాత్రం అలా అలా అంటూ పరుగులు తీశారు. ప్రసంగం ప్రారంభించగానే సభ నుంచి పెద్దఎత్తున మహిళలు తిరుగుముఖంపట్టారు. వారిని ఆపేందుకు నేతలు ప్రయత్నించి విఫలమయ్యారు. మరోవైపు సీఎం సభ పిఠాపురం ప్రజలకు ప్రత్యక్ష నరకాన్ని చూపించింది. నడిచి వెళ్లేవారిని సైతం పోలీసులు అడ్డుకున్నారు. దుకాణాలను సైతం మూయించివేశారు.సభకు రెండు కిలోమీటర్ల దూరంలోనూ బారికేడ్లు ఏర్పాటుచేసి ప్రజలను ముప్పుతిప్పలు పెట్టారు. వంగా గీతను గెలిపిస్తే డిప్యూటీ సీఎంను చేస్తానని ప్రకటించారు. అది కూడా డిప్యూటీ సీఐ అంటూ ఉదహరించడం ఆశ్చర్యపరిచింది. తనను గెలిపించకపోతే బటన్ నొక్కిన పథకాల నిధులు రావంటూ ప్రజలను బెదిరించే ప్రయత్నం చేశారు. పవన్‌కల్యాణ్‌పై వ్యక్తిగతంగా విమర్శలు చేశారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గాన్ని తన ఎన్నికల ఆఖరి ప్రచార సభ కోసం సీఎం జగన్ ఎంచుకున్నారు. శనివారం మధ్యాహ్నం 2.55 గంటలకు పిఠాపురం రావాల్సిన జగన్ గంటకు పైగా ఆలస్యంగా చేరుకున్నారు. నేరుగా బస్సులో ఉప్పాడ సెంటర్‌కు చేరుకుని అక్కడ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అన్ని సభల్లో మాదిరిగా గత మేనిఫెస్టో 99 శాతం అమలుచేశానంటూ గొప్పలు చెప్పుకున్నారు. పవన్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడంతో జనం అసహనం వ్యక్తం చేశారు. సీఎం ప్రసంగం పూర్తయ్యేసరికి సభాప్రాంగణం సగానికి పైగా ఖాళీ అయింది. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతావిశ్వనాథ్ నా పుట్టుక పిఠాపురం కాదంటూ అవమానకరంగా మాట్లాడుతున్నారని, నా బిడ్డ సాక్షిగా ఇక పిఠాపురం వదిలివెళ్లనన్నారు. నా అంతిమ సంస్కారాలు పిఠాపురం పాదగయ క్షేత్రం చెంతనే చేయాలని కోరుకుంటున్నా అని కన్నీరు పెట్టుకున్నారు. సీఎం జగన్ సభకు జనసమీకరణకు వైసీపీ నేతలు అష్టకష్టాలు పడ్డారు. సీఎం రాక సందర్భంగా షాపులు మూసివేయించారు.

ప్రచారం సమాప్తం

- రేపే పోలింగ్.. ఏర్పాట్లు పూర్తి.. జిల్లాలో 144 సెక్షన్
- ఓటర్లకు భంగం కలిగిస్తే చర్యలు.. బైండోవర్ కేసులు
- అందరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత

రాజమహేంద్రవరం, మే11(ఆంధ్రజ్యోతి): సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల ప్రచార ఘట్టం సమాప్తయింది. ఎండలో తిరిగి తిరిగి అలసిసొలసిన నేతలు, పార్టీల కేడర్ కాస్త నీడకు చేరారు. మార్చి 16న ఎన్నికల షెడ్యూల్ మొదలైనప్పటి నుంచి అభ్యర్థులు, కేడర్ జనంలోనే ఉన్నారు. శనివారం సాయంకాలం ఆరు గంటలతో ప్రచారం ముగిసింది. కాగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత శనివారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి. సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లుచేశాం. స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు చేయాలని ఆమె పేర్కొన్నారు. ఓటర్లకు భంగం కలిగించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. బైండోవర్ కేసులు నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోపల, బయట కూడా సీసీ కెమేరాలు ఏర్పాటుచేశామని, నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉందని, ప్రచారం ముగిసిన నేపథ్యంలో ఎవరూ ఏవిధమైన ప్రచారం చేయకూడదన్నారు. పోలింగ్‌రోజున ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలన్నింటికీ సెలవు ప్రకటించినట్టు చెప్పారు. రానున్న 48 గంటలు డ్రైడేగా పాటించాలని, ఎక్కడ మద్యం అమ్మకాలు లేకుండా నిషేధించినట్టు తెలిపారు. జిల్లాలో 164 ప్రాంతాల్లో 375 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. అక్కడ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటుచేశామన్నారు. దివ్యాంగులు, వృద్ధులు సులువుగా పోలింగ్ కేంద్రానికి రావడానికి వీలుగా 1577 వీల్‌ఛైర్లు అందుబాటులో ఉంచినట్టు చెప్పారు. ఆదివారం, సోమవారం జిల్లా ప్రధాన కేంద్రంలో కంట్రోలురూమ్ ఏర్పాటుచేశామని, ఏ సమస్య తలెత్తినా 18904252540 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్‌చేసి తెలియజేయాలని, ఓటర్ల సమాచారంకోసం 1950 నంబరు సంప్రదించవచ్చున్నారు. మద్యం, నగదు, ఇతర బహుమతులతో ప్రలోభాలకు గురిచేస్తే సీవిజిల్ యాప్‌కు నేరుగా వీడియోలు, ఫొటోలు పంపవచ్చని చెప్పారు. మీ ఫిర్యాదు అందిన 10 నిమిషాల్లో అధికారులు అక్కడకు చేరుకుని నియంత్రిస్తారని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

ఎన్నికల సామగ్రి పంపిణీకి ఏర్పాట్లు పూర్తి



రాజానగరం, మే 11: ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా రాజానగరం నియోజకవర్గానికి అవసరమైన పోలింగ్ సామగ్రి పంపిణీకి ఆదికవి నన్నయ యూనివర్శిటీలో శనివారం రాత్రి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాజానగరం నియోజకవర్గాన్ని 20 రూట్లుగా విభజించినట్లు ఎన్నికల అధికారులు తెలియజేశారు. నియోజకవర్గంలోని కోరుకొండ, సీతానగరం, రాజానగరం మూడు మండలాల్లోని 216 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఎన్నికల సిబ్బందితో పాటు ఎన్నికల సామగ్రిని తరలించేందుకు 60 బస్సులు నన్నయ ప్రాంగణానికి ఇప్పటికే చేరుకున్నాయి. నియోజకవర్గంలో 2,16,491 మంది ఓటర్లు ఉండగా, వీరిలో పురుషులు 1,06,879 మంది కాగా, 1,09,606 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్ ఆరుగురు ఉన్నారు. ప్రశాంత వాతావరణలో పోలింగ్ నిర్వహణ కోసం పీవో, ఏపీవో, ఓపీలతో కలిసి మొత్తంగా 1400 మంది సిబ్బందిని నియమించారు. అలాగే నియోజకవర్గంలో 50 సమస్యాత్మక గ్రామాలను గుర్తించినట్టు సంబంధిత అధికారులు చెప్పారు.

దివ్యాంగులకు ఉచిత రవాణా



రాజమహేంద్రవరం (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల సంఘం అన్ని విధాలా ఏర్పాట్లు చేసింది. ఏ ఒక్క ఓటరు కూడా అసౌకర్యం వల్ల ఓటు వేయకుండా ఉండరాదనే ఉద్దేశంతో చర్యలు తీసుకొంది. దీనిలో భాగంగా దివ్యాంగ ఓటర్లకు ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించింది. పోలింగ్ కేంద్రాల వద్ద వారికి సహాయం చేయడానికి వలంటీర్లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద తప్పని సరిగా దివ్యాంగులు పోలింగ్ గదిలోకి వెళ్లడానికి వీలుగా ర్యాంపులను నిర్మించారు. దివ్యాంగుల కోసం 'సాక్షం(saksham)' అనే యాప్‌ని ఎన్నికల సంఘం రూపొందించింది. దివ్యాంగులు ఆ యాప్‌ని వారి సెల్‌ఫోన్‌లో గూగుల్ ప్లే ద్వారా డౌన్‌లోడ్ చేసుకొని రిక్వెస్ట్ పంపిస్తే వారికి ఉచిత రవాణా, వలంటీర్ సదుపాయం కల్పిస్తారు.

హైదరాబాద్-రాజమహేంద్రవరం ప్రత్యేక బస్సులు



కొవ్వూరు, మే 11: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరానికి ఈ నెల 11,12 తేదీల్లో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్టు కొవ్వూరు డిపో మేనేజర్ వైవీవీఎస్ కుమార్ తెలిపారు. అలాగే 13,14 తేదీల్లో తిరుగు ప్రయాణానికి స్పెషల్ బస్సులను నడపనున్నామని, ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

● కొవ్వూరు కొత్త బస్టాండ్ ఆవరణలో మూడు జామాయిల్ చెట్లను వేలం ద్వారా విక్రయించనున్నట్టు డిపో మేనేజర్ తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 16వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు బస్టాండ్ ఆవరణలో జరిగే వేలంలో పాల్గొనాలని చెప్పారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి



అనంతపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మద్దిపాటి

నల్లజర్ల, మే 11: రాష్ట్రంలో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని టీడీపీ-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. శనివారం అనంతపల్లిలో ముగింపు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీకి ఓటేస్తే మీ భూములు మీకు దక్కకుండా పోతాయని, మళ్లీ అరాచక పాలన చవి చూడాల్సి వస్తుందని అన్నారు. చంద్రబాబు సీఎం అయితే అందరికీ సూపర్ సిక్స్ పథకాలు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థినైన తనకు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ముళ్ళపూడి బాపిరాజు, సతీష్, పసుమర్తి రతీష్, యద్దనపూడి బ్రహ్మరాజు, యలమాటి శ్రీనివాసరావు, గురిమిల్లి శ్రీను పాల్గొన్నారు.

కోటిలో ప్రచారం

రాజానగరం(కోరుకొండ) మే 11: రాజానగరం నియోజకవర్గంలోని కోరుకొండ మండలం కోటి గ్రామంలో ఎన్డీయే అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి కుమార్తె నివేదిత టీడీపీ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణతో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమలం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు ముద్రను వేసి పురందేశ్వరిని, గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి బత్తుల బలరామకృష్ణను గెలిపించాలని కోరుతూ గ్రామంలో పాదయాత్ర చేపట్టారు.

పోలింగ్ నిర్వహణకు పటిష్టమైన భద్రత



రాజమహేంద్రవరంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ జగదీష్

- ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి: ఎస్పీ జగదీశ్

రాజమహేంద్రవరం, మే 11(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహించడానికి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని ఎస్పీ జగదీశ్ పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ రోజున(సోమవారం) సెక్షన్ 144 అమలులో ఉంటుందన్నారు. తూర్పుగోదావరితోపాటు ఇతర జిల్లాల నుంచి వచ్చిన 1700 మంది పోలీసు సిబ్బంది, 10 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలు విధుల్లో ఉన్నాయని ఆయన వెల్లడించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరగడానికి ప్రజలు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తారనే అనుమానం ఉన్న వారు, రౌడీషీటర్లపై నిరంతర నిఘా ఉంచామన్నారు. వారి కదలికలను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకూ 1098 మంది రౌడీషీటర్లను, 173 మంది గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడిన వారిని బైండోవర్ చేశామన్నారు. 178 లైసెన్స్‌డ్ వెపన్స్ స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ వివరించారు. ఏదైనా సమస్య ఉత్పన్నమైనా సంయమనం పాటించాలన్నారు. నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రెండు మోడల్ పోలింగ్ కేంద్రాలు ప్రారంభం

దివాన్‌చెరువు, మే 11: లాలాచెరువు, హౌసింగ్‌బోర్డు కాలనీలోని జడ్పీ ఉన్నత పాఠశాలలోని 145 పోలింగ్ కేంద్రాన్ని మహిళా మోడల్ పోలింగ్ కేంద్రంగా తీర్చిదిద్దినట్టు జిల్లా కలెక్టర్ కె.మాధవీలత తెలిపారు. హౌసింగ్‌బోర్డు కాలనీలోని ఉన్నత పాఠశాలలో 145 మహిళా మోడల్ పోలింగ్ కేంద్రాన్ని, 147 మోడల్ పోలింగ్ కేంద్రాన్ని శనివారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా ఓటర్లు అధికంగా ఉన్న 145 పోలింగ్ కేంద్రాన్ని మహిళ పోలింగ్ కేంద్రంగా గుర్తించి అందుకు అనుగుణంగా తీర్చిదిద్దినట్టు చెప్పారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలోనూ ఒక్కొక్క పోలింగ్ కేంద్రాన్ని మహిళా మోడల్ పోలింగ్ కేంద్రంగా ఎంపిక చేశామన్నారు. మోడల్ పోలింగ్ కేంద్రాలు నేపథ్యంలో లాలాచెరువు హౌసింగ్ బోర్డులోని పాఠశాల ప్రాంగణంలో రెండు పీఎస్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి తాగునీరు, వైద్యశిబిరం అందుబాటులో ఉంచడం ద్వారాప్రత్యేక ఆకర్షణ కలిగించేలా ఏర్పాట్లు చేసినట్టు కలెక్టర్ చెప్పారు. మోడల్ మహిళా పీఎస్ 145లో మహిళా సిబ్బందిని ప్రత్యేకంగా విధుల్లో నియమించామన్నారు. ఇక్కడ మహిళా ఓటర్లు 739 మంది, పురుషులు 683 మంది ఉన్నారన్నారు. 147 మోడల్ పోలింగ్ కేంద్రంలో పురుషులు 698 మంది, మహిళాలు 723 మంది ఓటర్లు ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో, రాజానగరం రిటర్నింగ్ అధికారి ఎ.చైత్రవర్షిణి తదితరులు పాల్గొన్నారు.



హౌసింగ్‌బోర్డుకాలనీలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

ఎన్నికలకు సర్వం సిద్ధం

గోపాలపురం, మే 11: ఈ నెల 13న జరిగే ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్టు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేఎల్ శివజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. గోపాలపురంలోని బీఆర్ అంబేడ్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఆదివారం 7గంటలకు ఎన్నికల మెటీరియల్ పంపిణీ చేస్తామన్నారు. నియోజకవర్గంలో 25 రూట్లు ఏర్పాటు చేశామని, 1100 మంది ఎన్నికల సిబ్బందిని నియమించామని చెప్పారు. 848 పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తుకు 600మంది పోలీసులను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల సిబ్బంది ఉదయం 6గంటలకే డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు హాజరు కావాలని అన్నారు.

ఓటర్లకు అన్ని వసతులు కల్పించాలి

ఎన్నికల పరిశీలకుడు కమల్‌కాంత్ సరోచ్

తాళ్లపూడి, మే 11: ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా పోలింగ్ అన్ని వసతులూ కలిపించాలి అని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు కమల్‌కాంత్ సరోచ్ అధికారులను ఆదేశించారు. మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆయన తాళ్లపూడిలోని పోలింగ్ కేంద్ర వద్ద అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటు వేయడానికి వచ్చే వారికి తాగునీరు, వృద్ధుల కోసం కుర్చీలు, దివ్యాంగుల కోసం వీల్‌చైర్‌లు, నీడ కోసం టెంట్లు, మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో లైజన్ అధికారి మూర్తి, తహశీల్దార్ సీహెచ్ శ్రీనివాసరావు, నోడల్ అధికారి జోడాల వెంకటేశ్వరరావు, సెక్టార్ అధికారి నేత్రాజీ, బీఎల్‌వోలు పాల్గొన్నారు.



తాళ్లపూడిలో పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల పరిశీలకుడు కమలకాంత్

ఓటు అంబాసిడర్ పోటీలు

ఓటేసి ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేయాలి: కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం, మే 11(ఆంధ్రజ్యోతి): ఓటర్లలో మరింత చైతన్యం పెంచడం కోసం, ఒకరిని చూసి మరొకరు ఓటు వేయడానికి పోటీ పడడం కోసం ఈనెల 13న పోలింగ్ రోజున జిల్లాలో ఓటు అంబాసిడర్ పేరుతో వీడియో, ఫొటో బైట్ పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.మాధవీలత శనివారం రాత్రి ఓ ప్రకటనలో తెలిపారు. 13న ఓటు వేసిన తర్వాత ప్రతిఒక్కరూ ఫొటో గానీ గ్రూపు ఫొటో గానీ, వీడియో గానీ తీసుకుని, వాటికి హ్యాష్‌ట్యాగ్ ఓటు ఈజీ అని అనుసంధానం చేసి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రతిఒక్కరికీ ధ్రువపత్రం జారీ చేస్తామని, అంతేకాక ఉత్తమ ఫొటోలు, వీడియోలకు నగదు బహుమతి కూడా ఇస్తామన్నారు. నేనూ ఓటు వేస్తున్నాను. మీరూ ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు.

12 గుర్తింపు కార్డులు

ఓటు వేయడానికి వచ్చినపుడు ఓటరు కచ్చితంగా ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఏదొక గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత తెలిపారు. మొత్తం 12 రకాల గుర్తింపు కార్డులు ఉన్నాయని, వాటిలో ఎపిక్ కార్డు, పాసుపోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్‌కార్డు, పాన్‌కార్డ్, ఫొటోతో ఉన్న బ్యాంక్ పాసుబుక్, పాస్‌బుక్, సేవా గుర్తింపు కార్డు, ఉపాధి హామీ జాబ్‌కార్డు, స్మార్ట్ ఐడీకార్డు, పీడబ్ల్యూడీ ఐడీ కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు, ఎంపీ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ఐడీ కార్డు లలో ఏదో ఒకటి ఉపయోగించుకోవచ్చని చెప్పారు.

ఓటర్లు కసిగా ఉన్నారు..



రంగంపేటలో ఓ బడ్డీకొట్టు వద్ద కూర్చుని జనంతో మాట్లాడుతున్న స్కందన్

- డబ్బు తీసుకున్నా... మా నిర్ణయం మారదని ఓటర్లు స్పష్టీకరణ
- ఎలక్షన్ వాచ్ పేరిట జనంతో మమేకమైన సీఎఫ్‌డీ ప్రతినిధి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి స్కందన్

రాజమహేంద్రవరం, మే 11(ఆంధ్రజ్యోతి) : ఓటర్లు కసిగా ఉన్నారు. అందరూ పోలింగ్ తేదీ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ సారి పోలింగ్ శాతం పెరుగుతుందని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ (సీఎఫ్‌డీ), స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె.స్కందన్ అన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎలక్షన్ వాచ్ పేరిట జనం నాడితెలుసుకోవడానికి, వారికి ఓటు వేయవలసిన అ వసరం గురించి చెప్పడానికి ఆయన శనివారం తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించారు. సీనియర్ జర్నలిస్ట్ పెద్దాడ నవీన్‌తో కలిసి రాజమహేంద్రవరం సిటీ, రూరల్ కాతేరు, కోలమూరు, కొంతమూరు గ్రామాలు, రాజానగరం నియోజకవర్గం పరిధిలోని దివాన్‌చెరువు, రాజానగరం, ఎస్‌టీ.రాజాపురం, నరేంద్రపురం, నందరాడ, దోసకాయలపల్లి, మధురపూడి, గాడాల, అనపర్తి నియోజకవర్గం పరిధిలోని వడిశలేరు, రంగంపేట గ్రామాల ప్రజలతో మమేకమయ్యారు. ఎక్కడ జనం కనిపించినా కారు దిగారు. ఆయన ఆంగ్లంలో అడిగిన ప్రశ్నలను నవీన్ తెలుగులో చెప్పి ప్రజల అభిప్రాయాలు తీసుకున్నారు. రంగంపేటలో ఓ చిన్నబడ్డీకొట్టు వద్ద జనంతో కూర్చుని ఎన్నికల పరిస్థితిపై ఆరా తీశారు. అందరూ ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నామని, 13వ తేదీ కోసం ఎదురు చూస్తున్నా మని చెప్పడంతో ఆయన అందరినీ అభినందించి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం గురించి వివరించారు. డబ్బు ప్రభావం గురించి ఆయన ప్రశ్నించి నపుడు అందరూ ఒకటే సమాధానం. అభ్యర్థులెవరూ సొంతడబ్బులివ్వరు.. ప్రజల సొమ్మే కదా? తాము ఎవరు ఇచ్చినా తీసు కుంటాం.కానీ ఓటు తాము నిర్ణయించుకు న్నవారికే వేస్తాం. ఇప్పటికే నిర్ణయించుకున్నాం. అది డబ్బుతో మారదు అని చెప్పడంతో స్కందన్ ఆశ్చర్యానికి గురయ్యారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న వారు కూడా ఓటు వేయ డానికి ఇప్పటికే గ్రామాలకు చేరుకున్నా రని, వారికి రెండు రోజులు సెలవులు కూడా కలిసి వచ్చాయని ప్రజలు చెప్పడం గమనార్హం. ఈ ప్రాంతంలో పోలింగ్ సమయంలో గొడవలు ఉంటాయా అని ఆయన ప్రశ్నించగా గతంలో చిన్న చిన్న ఘర్షణలు సహజమని..గతంలో అందరూ హుందాగానే వ్యవహరించామని చెప్పారు. స్కందన్ మాట్లాడుతూ అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి. ప్రశాంతంగా పోలింగ్ జరగాలి. పోలింగ్ శాతం పెరిగితే ప్రజాస్వా మ్యానికి విలువ పెరుగుతుందన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి అరుణకుమారి

కొవ్వూరు, మే 11: కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ అభ్యర్థి అరిగెల అరుణకుమారి అన్నారు. కొవ్వూరులోని అచ్చాయమ్మకాలనీలో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థినైన తనకు, ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజుకు హస్తం గుర్తుపై వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పట్నాల శ్రీనివాస్, కొంబత్తుల రమణ, పట్టణాధ్యక్షుడు గందం బాపూజీ, కొనిదెల శ్రీనివాసరావు, బొనిగే రాంబాబు, పాలకుర్తి ప్రభాకరచౌదరి, గెద్దం సాయిబాబా, ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు.

గోపాలపురం: మండలంలోని పెద్దాపురం, వేళ్లచింతలగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి సోడదాసి మార్టిన్ లూథర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ రైతు రుణ మాఫీ, ప్రత్యేకహోదా, ఉచిత విద్య, ఉపాధి హామీ, రైతు పెట్టుబడి, పేదవాడి సొంతింటి కలకు రూ.5 లక్షలు, కేజీ టు పీజీ ఉచిత విద్య కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి దేశ, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్‌కు ఓటేయాలన్నారు. కార్యక్రమంలో జ్యేష్ట సతీష్ బాబు, మటపర్తి రామ్మోహనరావు, గన్నిన రామారాయుడు, కొల్లూరి బాబాజీ రావు, పిట్టా రామారావు, ఆలపాటి రామ్మోహనరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొంతా శ్యాం

కొవ్వూరు, మే 11: నియోజవర్గంలో దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలను పరిష్కరిస్తామని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొంతా శ్యాం రవి ప్రకాష్ అన్నారు. బావి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శనివారం ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి అక్రమాలను అరికట్టడంతో పాటు పేదల కోసం తమ పార్టీ పనిచేస్తుందన్నారు. సంక్షేమం ముసుగులో కేవలం రెండు కుటుంబాలు రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయన్నారు. కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో రైళ్ల హాల్టులను రద్దుచేశారని, ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ సర్వీసులు పట్టణంలోకి రాకుండా చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. సమస్యల పరిష్కారం కోసం 13న జరిగే ఎన్నికల్లో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీకి బావి గుర్తుపై ఓటువేయాలన్నారు.

ప్రక్కిలంకలో వేంకటేశ్వరస్వామి కల్యాణం

తాళ్లపూడి, మే 11: మండలంలోని ప్రక్కిలంక గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం పద్మావతి అలివేలుమంగ సహిత వేంకటేశ్వర కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపవరం గ్రామానికి చెందిన మహిళలతో గానామృతం చేపట్టారు. ఈ సందర్భంగా కోలాటం ప్రదర్శించారు. అనంతరం జరిగిన అన్నసమారాధనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

దేవరపల్లి, మే 11: దేవరపల్లి ఎస్ఈబీ పరిధిలో జరిగిన దాడుల్లో నల్లజర్ల మండలం తెలికిచర్లలో 10 మద్యం సీసాలతో ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్టు సీఐ స్వామి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలి

● టీడీపీ-జనసేన-బీజేపీ కొవ్వూరు అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు



కొవ్వూరులో ప్రచారం నిర్వహిస్తున్న కూటమి అభ్యర్థి ముప్పిడి

కొవ్వూరు, మే 11: ఒక్కచాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ అమరావతి, పోలవరం నిర్మాణాలతో పాటు గ్రామాల అభివృద్ధిని కుంటుపర్చారని టీడీపీ-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరులోని 1,2,3 వార్డుల్లో శనివారం ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఓటు వేసే ముందు అనుభవానికా, అరాచకానికా ఆలోచించాలన్నారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. జగన్‌రెడ్డికి సంపాదించుకోవడం, దోచుకోవడం తప్ప పరిపాలన తెలియదని ప్రజలకు అర్థమయ్యిందన్నారు. మౌలిక సదుపాయాలైన పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ, తాగునీటి సరఫరా లేక నియోజకవర్గ ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. దీంతో ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కొవ్వూరు నియోజకవర్గంలో వన్‌సైడ్‌గా జరగబోతున్నాయన్నారు. జగన్మోహనరెడ్డికి ఓటేయడమంటే మన భూ హక్కులని, మన ఆస్తి హక్కులపై అధికారాలన్నీ పూర్తిగా వైసీపీ నాయకులకు కట్టబెట్టినట్లేనని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థినైన తనకు సైకిల్‌గుర్తుపై, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటువేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలోసూరపనేని చిన్ని, కౌన్సిలర్ బొండాడ సత్యనారాయణ, మద్దిపాటి మురళీ, పెనుమాక జయరాజు, కొల్లి రమేష్, కొప్పాక జవహర్,మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళను ఓటు అభ్యర్థిస్తున్న దృశ్యం

అంతర్జాతీయ యోగా శిక్షకుడు సత్యనారాయణరాజు మృతి



సత్యనారాయణరాజు (ఫైల్‌ఫొటో)

కొవ్వూరు, మే 11: కొవ్వూరులోని గౌతమీనగర్‌కు చెందిన అంతర్జాతీయ యోగా శిక్షకుడు దండు సత్యనారాయణ రాజు(82) శనివారం ఉదయం మృతి చెందారు. సత్యనారాయణరాజు స్థానిక గోష్పాదక్షేత్రంలో పతంజలి యోగా ఆశ్రమం నెలకొల్పి ఎంతోమందికి యోగా శిక్షణను అందించారు. రాజమహేంద్రవరం, నిడదవోలు పట్టణాలతో పాటు ప్రముఖ పట్టణాల్లో వేలాది మందికి యోగా శిక్షణ ఇచ్చారు. పలు టీవీ చానళ్లలో యోగాపై శిక్షణా తరగతులను నిర్వహించారు. సత్యనారాయణరాజు అంతర్జాతీయ స్థాయిలో 11, జాతీయస్థాయిలో 28 అవార్డులు అందుకున్నారు. ఆయన యోగా రాజు, రబ్బరు మనిషిగా పేరుగాంచారు. అతనికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. యోగారాజు మృతి పట్ల పట్టణానికి చెందిన పలువురు సంతాపం తెలిపారు.

వైసీపీని ఇంటికి పంపేందుకు సిద్ధం

దేవరపల్లి, మే 11: వైసీపీని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సువర్ణరాజు అన్నారు. మండలంలోని సంగాయిగూడెంలో, గాంధీనగరంలో ఆయన శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజును, రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూ కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కరుటూరి ఉషారాణి, కరుటూరి శ్రీనివాస్, యద్దనపూడి రవీంద్ర, కాట్రగడ్డ అశోక్, బ్రహ్మరాజు, ఆచంట శేషారావు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన స్నానం సరదా

గోదావరిలో మునిగి యువకుడి మృతి



శశికుమార్ (ఫైల్ ఫొటో)

గోపాలపురం/ఆత్రేయపురం, మే 11: సరదాగా స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తూ గోదావరిలో మునిగి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బొబ్బర్లంక గ్రామంలో శనివారం జరిగింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకా రం.. గోపాలపురం మండలం దొండపూడికి చెందిన గ్రే వీరవెంకట శశికుమార్(18) ఇద్దరు స్నేహితులతో కలిసి సెల్‌ఫోన్ రిపేర్ చేయించుకునేందుకు శనివారం ఉదయం రాజమహేంద్రవరం వెళ్లారు. ఫోన్ రిపేర్ చేయించుకుని ఇంటికి తిరిగొస్తూ మార్గమధ్యంలో ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద ఆనకట్ట వద్ద బొబ్బర్లంక పరిధిలోని అన్నపూర్ణమ్మ గుడిసమీపంలో నదీ స్నానానికి వెళ్లారు. స్నానం చేస్తుండగా జారిపడి శశికుమార్ మునిగిపోయాడు. స్నేహితులిద్దరూ గ్రహించి ఒడ్డుకు చేరుకుని కాపాడేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. స్థానికులు గాలించి మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆత్రేయపురం ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధం

కొవ్వూరు, మే 11: కొవ్వూరులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధమైంది. పట్టణంలోని రాజీవ్‌కాలనీలో శనివారం మధ్యాహ్నం కారె రాముకు చెందిన తాటాకింటిలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. బాధితులు, స్థానికుల సమాచారంతో అగ్నిమాపక శాఖాధికారి ఏవీఎస్ఎన్ఎస్ వేణు ఆధ్వర్యంలో సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదంలో రూ.2 లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్టు ఆయన తెలిపారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గిడుగును గెలిపించండి

మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు



రాజమహేంద్రవరంలో ప్రచారం నిర్వహిస్తున్న గిడుగు

రాజమహేంద్రవరం సిటీ, మే 11: రాజమహేంద్రవరం కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేస్తున్న గిడుగు రుద్రరాజును గెలిపించాలని పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు కోరారు. రాజమహేంద్రవరంలోని పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడారు. మాజీ ఎమ్మెల్సీగా గిడుగు రుద్ర రాజు సేవలు అందించారని గుర్తుచేశారు. తమ నేత రాహుల్‌గాంధీ జోడోయాత్రతో దేశంలో పరిస్థితులను అధ్యాయనం చేశారన్నారు. రైతులు ఉద్యమాలు చేస్తే ప్రధాని మోదీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రాహుల్‌గాంధీ.. మోదీ ప్రభుతానికి వ్యతిరేకంగాను, ప్రమాదంలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం రాహుల్‌గాంధీ ఉద్యమిస్తున్నారన్నారు. రుద్రరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదల జీవితాల్లో వెలుగులు నింపుతామని, పార్లమెంట్‌ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఇదిలా ఉండగా రాజమహేంద్రవరంలో రుద్రరాజు, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి బోడా వెంకట్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి టి.మధు, కొండలరావు, కాంగ్రెస్ నాయకులు బెజవాడ రంగా, కె.శ్రీనివాస్, బర్రె సుబ్రహ్మణ్యం, యిజ్జరౌతు విజయలక్ష్మీ, చింతాడ వెంకటేశ్వరరావు, బత్తిన సుబ్బారావు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలి

టీడీపీ-జనసేన-బీజేపీ నిడదవోలు అభ్యర్థి దుర్గేష్.. వేలివెన్నులో ఎన్నికల ప్రచారం



వేలివెన్నులో దుర్గేష్‌కు, శేషారావుకు హారతులిస్తున్న మహిళలు

ఉండ్రాజవరం, మే 11: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని నిడదవోలు కూటమి అభ్యర్థి కందుల దుర్గేష్ కోరారు. శనివారం మండలంలోని వేలివెన్ను గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరు ఆలోచించి రాష్ట్రంలో మంచిపాలన కోసం ఎన్డీయే కూటమి విజయానికి కృషి చేయాలని కోరారు. నిడదవోలు నియోజకవర్గం అభివృద్ధికి శక్తిమించి పనిచేస్తానని కందుల పేర్కొన్నారు. టీడీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ రాష్ట్రంలో అక్రమ పాలనకు ఓటర్లు చరమగీతం పాడాలని కోరారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థి దుర్గేష్‌కు గ్లాసు గుర్తుపైన, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపైన ఓటు వేయాలని చెప్పారు. ప్రచారం సందర్భంగా గ్రామంలో మహిళలు వారికి అడుగడున హారతు లు పట్టారు. కార్యక్రమంలో నాయకులు బోగవల్లి ప్రసాద్, సింహాద్రి రామకృష్ణ, బూరుగుపల్లి శ్రీనివాసరావు, అత్తిలి సత్యనారాయణ, చిట్టూరి సూర్యనారాయణ, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.